WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం, జూలై15, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 300 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## చంద్రబాబు వయసుపై పేర్ని వ్యాఖ్యల దుమారం

- తీవ్ర అసహనంలో వైకాపా నేతలు
- రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవి
- కుట్రలు చేసేకు సంస్కృతి వారిది
- మాజీమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శలు

5లో

TV3 CHANNEL

## మామిడికాయల లారీ బోల్తా

- తొమ్మిది మంది దుర్మరణం
- గటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

5

# జలవివాదంపై కేంద్రం చొరవ

## ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ

### చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం

### నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు



**ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది.**

**న్యూఢిల్లీ/అమరావతి (నినాదం):** కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధ వారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎంచంద్రబాబు భేటీకానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. 2లో





# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

### కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

### ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము

### ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం



**న్యూఢిల్లీ (నినాదం):** రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితు లయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. 2లో

## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం

### విభేదాలను వివాదాలుగా మార్చకూడదు

### చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో జైశంకర్ భేటీ




**బీజింగ్ (నినాదం):** దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ చైనాకు సూచించారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ-.. సంఘర్షణగా మారకూడదని జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 2లో

## అశోక గజపతి రాజుకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

### గవర్నర్‌గా నియమించినందుకు రాష్ట్రపతి, ప్రధానిలకు కృతజ్ఞతలు

**అమరావతి(నినాదం):** : గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణ మన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 2లో



## పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

- రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా
- రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం
- అరకు కాఫీకి అంతర్‌ఆజతీయ ఖ్యాతికి కృషి
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి



2

## తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం

### హిసానర్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా దగ్ధం

2

# మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు

### బ్రాండెడ్ మద్యాన్నే సరఫరా చేయాలి

### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి (నినాదం):** అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలను నిలిపివేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆబ్కారీశాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే రాష్ట్రంలో జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ-పెయిడ్ లిక్కర్ 2లో



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

### కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ

### కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి


### పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే

- బీఆర్‌ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బిఆర్‌ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



**బీఆర్‌ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.**

**నల్గొండ (నినాదం)::** ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. 2లో



2

## లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా ఓటమి

### చేజేతులా జార్చుకున్న విజయం

లండన్ : లార్డ్స్‌లో జరిగిన ఉత్కంఠభరిత టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు భారత్‌పై 22 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఈ విజయంతో ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో నిలిచింది. భారత ఆటగాడు రవీంద్ర జడేజా చివరి వరకు అద్భుతంగా పోరాడినప్పటికీ, జట్టుకు ఫలితం లేకుండా పోయింది.




# ధర్మవరంపట్టు చీరకు జాతీయ గుర్తింపు

### సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ధర్మవరం చేనేత

### ఢిల్లీలో అవార్డు అందుకున్న మంత్రి సవిత

**న్యూఢిల్లీ (నినాదం):** మన ధర్మవరం చేనేత పట్టు- చీరకు జాతీయ గుర్తింపు లభించింది.. దీనికి సంబంధించిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి 2024 అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సవిత, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అందుకున్నారు.. కాగా, భారత దేశ సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ధర్మవరం చేనేత పట్టు- చీర 2024 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' కార్యక్రమం క్రింద ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది.. ఈ గౌరవం ధర్మవరం పట్టు- చీరల ప్రత్యేకతను, నైపుణ్య సంపదను దేశ వ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపుచేసే దిశగా కీలకంగా మారుతుందని అంచనా వేస్తున్నారు.. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు- చేసిన అవార్డు ప్రదానోత్సవంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర వాణిజ్య 2లో

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు



- ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి, పొంగులేటి

**ఖమ్మం (నినాదం):** కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. 2లో

## అటవీశాఖలో ఖాళీల భర్తీకి సర్వీస్ కమిషన్ నిర్ణయం

అమరావతి : రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సోమవారం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ శాఖలో జనరల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 691 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. 2లో

నినాదం

## అశోక గజపతి రాజుకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

అశోక్ గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం

తిరుపతి : రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులో ఉన్న హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగీ పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి వచ్చిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. ప్రయాణికులను రైల్వే స్టేషన్‌లో దింపిన తర్వాత ట్రైన్ యార్డులోకి వచ్చింది. ఈ క్రమంలో ఇంజిన్ వెనుకవైపు ఉన్న బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అక్కడ పక్కనే మరో ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీకి మంటలు వ్యాపించాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కానీ, ఆ లోపే హిస్సార్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా కాలిపోయింది. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీ పాక్షికంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ప్రమాదం కారణంగా ఇతర రైళ్లకు ఎలాంటి నష్టం జరగలేదన రైల్వే పోలీసులు తెలిపారు. ఘటనపై మరింత దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.

## ధర్మవరం పట్టు చీరకు జాతీయ గుర్తింపు

పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా.. ఏపీ బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత.. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ఈ అవార్డులు వాణిజ్య రంగానికే కాకుండా, స్థానిక పరిశ్రమలకు విశేష ప్రోత్సాహం కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం హస్తకళల ప్రదర్శన మాత్రమే కాకుండా, భారతదేశ భవిష్యత్తుకు ఒక సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఈ అవార్డులు ఆంధ్రప్రదేశ్‌కు లభించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి సవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..

## మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు

నాటు- సారా విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన మద్యం విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొత్త విధానంతో మద్యం అక్రమాలకు చెక్ పెట్టడం వల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్లు విక్రయాలు రాష్ట్రంలో జరిగాయని, దీంతో ప్రజల ఆరోగ్యం పాడైందని చంద్రబాబు అన్నారు. 2014-19 మధ్య అమలైన మద్యం పాలసీ, గత ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం పాలసీ విధానంపై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం అధికారులకు దిశానిర్దేశర చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న మద్యం పాలసీతో రెవెన్యూ పెరిగిందన్నారు. నూతన మద్యం పాలసీ అమలు తర్వాత గతంతో పోలిస్తే కనీసం రూ.10 నుంచి రూ. 100 వరకు ధరలు తగ్గినట్టు- అధికారులు సీఎంకు వివరించారు. మద్యం ద్వారా దోపిడీ ఉండకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి నెలా కొనుగోలుదారులపై రూ.116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న 30 ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లను అనుమతించే అంశంపై కమిటీ- అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆబ్కారీ శాఖలో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్(ఏఐ) లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. డిస్టిలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకు వాహనాల కదలికలపై రియల్ - టైమ్‌లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు- చేసుకోవాలన్నారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## అటవీశాఖలో ఖాళీల భర్తీకి సర్వీస్ కమిషన్ నిర్ణయం

జులై 16 నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని వివరించింది. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీ ఆఖరు అని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొంది.

పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడలేదు

## వచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహించా

### గవర్నర్‌గా సిఫార్సు చేయడంపై బాబుకు థ్యాంక్స్

### కేంద్రమాజీమంత్రి అశోక్ గజపతి రాజు

విజయనగరం,జులై14 : తానెప్పుడూ పదవుల కోసం వెంపర్లాడలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అయితే ఏ పదవి తీసుకున్నా బాధ్యతగా పనిచేశానని అన్నారు. గవర్నర్‌గా తన పేరును సిఫార్సు చేసిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గోవా గవర్నర్‌గా నియమితులైనట్లు వార్తల నేపథ్యంలో ఆయన స్పందించారు. అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చిప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉందని అన్నారు. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అశోక్ గజపతిరాజు అన్నారు. తను ఏ పదవి చేపట్టినా బాధ్యతాయుతంగా,నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది.మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె.కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు.పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు,ఓడరేవులు,మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం

టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయని తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీ-వల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు- చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నాని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

## పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్ట్‌లు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ధోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు.

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరపున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది.
చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

## లార్డ్స్ టెస్ట్‌లో టీమిండిమా ఓటమి

ఈ మ్యాచ్‌లో జడేజా చేసిన కృషి అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, అది చివరకు జట్టును గెలిపించలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా టీ-మిండియాను కట్టడి చేశారు. వారి నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా, ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు ఆండర్సన్, బ్రాడ్ కీలక వికెట్లు- తీసుకుని భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. భారత బ్యాట్స్‌మెన్ ఈ ఒత్తిడిని తట్టు-కోలేక, కీలక సమయాల్లో వికెట్లు- కోల్పోయారు. జడేజా మాత్రం చివరి వరకు పట్టు-దలతో ఆడాడు. అతని ఆట భారత జట్టు-కు గెలుస్తామని అనిపించినప్పటికీ, ఇంగ్లండ్ బౌలర్ల దాడి ముందు ఆ ఆశలు ఆవిరయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా టీమిండియాను కట్టడి చేశారు. వారి నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా, ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు ఆండర్సన్, బ్రాడ్ కీలక వికెట్లు- తీసుకుని భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. భారత బ్యాట్స్‌మెన్ ఈ ఒత్తిడిని తట్టు-కోలేక, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయారు. జడేజా మాత్రం చివరి వరకు పట్టు-దలతో ఆడాడు. అతని ఆట భారత జట్టు-కు గెలుస్తామని అనిపించినప్పటికీ, ఇంగ్లండ్ బౌలర్ల దాడి ముందు ఆ ఆశలు ఆవిరయ్యాయి. సోమవారం లార్డ్స్ -టె-స్ట్ చివరి రోజున, ఆతిథ్య జట్టు- భారత జట్టు-ను 170 పరుగులకు ఆలౌట్ చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో, ఇంగ్లాండ్ భారతదేశంతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉంది. అంతకుముందు, బెన్ స్టోక్స్ జట్టు లీడ్స్ టెస్ట్‌లో భారత్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. అదే సమయంలో, భారత జట్టు రెండవ -టెస్ట్ ను 336 పరుగుల తేడాతో గెలుచుకుంది. లార్డ్స్ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో 10 వికెట్లకు 387 పరుగులు చేసింది. వారి తరఫున జో రూట్ 104 పరుగులు, జేమీ స్మిత్, బ్రైడాన్ కార్స్ వరుసగా 51, 56 పరుగులు చేశారు. ఆ తర్వాత భారత్ కూడా 10 వికెట్లకు 387 పరుగులు చేసింది. వారి తరఫున కేఎల్ రాహుల్ 100, రిషబ్ పంత్ 74, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 10 వికెట్లు- కోల్పోయి 192 పరుగులు చేసి భారత్ ముందు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిరచింది. దానిని భారత జట్టు- సాధించలేకపోయింది. చివరకు 170 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తరఫున ప్రధానంగా జడేజా 61, కేఎ రాహుల్ 39, కరుణ్ నాయర్ 14, నితీష్ 13 పరుగులే అత్యధికం కావడం విశేషం. జడేజా 61 పరుగులతో నాటౌట్???గా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో 181 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు.

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

### ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం

హైదరాబాద్,జూలై14 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

IN THE COURT OF THE HONOURABLE II ADDL JUNIOR CIVIL JUDGE VI ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT: UPPAL AT: L.B.NAGAR
O.S.NO. 907 OF 2025

BETWEEN:
1. Mrs.Kousaliya W/o. Late Lalit Kumar Tiwari, Age: 59 Years; Occupation: House wife, R/o. H.No.1-5-440, Phanigiri Colony, Kothapet Village, Uppal Mandal Medchal-Malkajgiri District -500060 ...(Plaintiff No.1)
2.Mr.Nav Ratan Tiwari S/o Late Lalit Kumar Tiwari, Age 43 Years: Occupation: Business,R/o. R/o. H.No.1-5-440, Phanigiri Colony, Kothapet Village,Uppal Mandal, Medchal-Malkajgiri District -500060 .. (Plaintiff No.2)
3.Saritha W/o Late.Lalit Kumar Tiwari,W/o. D. Gouri Shanker, Age 40 Years: Occupation: Housewife, R/o. H.No.1-5-378, New Maruthinagar,Kothapet Village, Uppal Mandal, Medchal-Malkajgiri District - 500060 ...(Plaintiff No.3)

VS

1.The Tahasildar / Mandal Revenue Officer,Uppal Mandal, Medchal_Malkajgiri Disirct-500039
2. ALL CONCERNED .... Defendants

Please take notice that the above named plaintiffs have filed the above suit against defendants for declaration to declare the plaintiffs has the legal heirs of late Sunkara Venkata Raja Rao for the purpose of legal status, who died on 10.01.2008 leaving behind the Plaintiffs and same case is posted to 28.08.2025, for objections of the defendants, and if any person or persons have any objection,right, claim, title or interest on behalf of defendants may 28.08.2025 at 10.30. a.m, appear before the above mentioned court on through person or their advocate, otherwise the Honourable court may be pleased to pass on appropriate order in the above suit.

(BY ORDER OF THE COURT)
Mr. Ch. Balaji S.S Bhupathi,
A. Anil Kumar Yadav,
Advocates,
Counsel for Plaintiffs
No. 16-11-269, Musarambagh, Malakpet, Hyderabad 500036 Cell:9030871138
balajissbhupathi-835@gmail.com

IN THE COURT OF THE HONBLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE - CUM-VII METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.No. 291 OF 2025

Between
Balantrapu Veera Raju ....PLAINTIFF

AND

1. The Tahsildar, Abdhullapurmet, R.R.District
2. All Concerned

NOTICE
...DEFENDANTS

You are hereby informed that the Plaintiff in the above suit had filed in the above said Hon'ble court seeking for the relief of Declaration of legal heir status pertaining to the property of Late Sri B.G.Rama Rao during his life has purchased a Plot House bearing No.494 admeasuring 300 Sq. Yards or 250.84 Sq. Mts., in survey Nos. 376,400,401,402,404,405,406, situated in Pasmamla Village, Amberpet Gram Panchayat, Hayathnagar Taluk, Ranga Reddy District, Presently Abdullapurmet Mandal, in the Sub-Registrar, Hayathnagar, R.R.District and bounded by: North : 30' Wide Road; South: Plot No. 495; East: Plot No.505; West: 25' Wide Road and the same is stood posted to 29-8-2025. If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble court by **10.30 a.m.,** on **29-8-2025** either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
(K.V.SIVA PRASAD)
ADVOCATE
# office at H.No.6-3-2160/C-654, N.G.O's Colony,
Opp: Swamy Vivekananda Park, Vanasthalipuram,
Ranga Reddy District, Telangana - 500070.
Mobile No. 9866212285

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
O.S. No. 2634 of 2025

Between:
Smt. Garlapalli Jyotsna & Others ...Plaintiffs
And
To All Concerned & Another ...Defendants

To,
All Concerned

NOTICE
Please take notice that the above named Plaintiffs have filed the above suit to Declare the Plaintiffs as Legal Heirs of Late Sri. Garlapalli Arun Kumar, and the same is posted on 01-08-2025. That if any person/s has got any kind of objection in the above matter may appear before the Hon'ble Court on 01-08-2025 at 10.30 A.M. either personally or through an Advocate, failing the matter will be decided on the material available.

By the Order of the Court
Valentina, Advocate
Counsel for the Plaintiffs
H.No: 2-1-49/138, KPHB, Kukatpally
Medchal-Malkajgiri Dist, Telangana - 500072.
Phone: 7097051022

# ఆ కార్యాలయంలో అంతా ఇంచార్జిలే..

### ఇంచార్జ్ అధికారుల పాలనతో మండల అభివృద్ధి అస్తవ్యస్తం




**కోదాడ (నినాదం):** సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం కూడా 30వ తారీకు లోపే స్థానిక ఎన్నికలను ముగించాలని కసరత్తు చేస్తుంది. స్థానిక ఎన్నికల నిర్వహణ లో ఎంపీడీవోల పాత్ర కీలకం. ఎన్నికల సమయంలో ఎన్నికల అధికారులు ఎంపీడీవో సహకారంతోటే పూర్తిస్థాయి లో పరివేక్షణ చేస్తుంటారు. కానీ కొన్నిచోట్ల పూర్తిస్థాయిలో ఎంపీడీవోలు లేకపోవడంతో మండలాలలో కిందిస్థాయి అధికారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు...మండల ప్రాదేశిక సభ్యుల పునర్విభజనకు ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేయబోతున్న తరుణంలో ఈ మార్గదర్శికాల ప్రకారం ఎంపీటీసీ స్థానాల విభజన కొత్తగా ఏర్పాట్లు ఈ ప్రక్రియలో ఎంపీడీవోల పాత్ర కీలకం కానీ అనంతగిరి మండలంలో వీరి పోస్టు ఖాళీగా ఉంది. ఇన్చార్జిలతోనే కొనసాగింపు నిబంధనల ప్రకారం ప్రతి మండలానికి ఒక ఎంపీడీవో ఉంటారు. మండలంలో ఎంపీడీవో పోస్టు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం కోదాడ ఎంపీడీవో ఇన్ చార్జీ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవోతో పాటు ఎంపీఓ పోస్ట్ కూడా ఖాళీగా ఉండడంతో ఎంపీవో కూడా కోదాడ బాధ్యతలు చేపట్టారు. రెండు ప్రధానమైన పోస్టులు ఖాళీగా ఉండటంతో మండలంలో అభివృద్ధి కుంటుపడింది..

**ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్‌కు ఇబ్బంది..**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారి దరి చేరడంలో ఎంపీడీవో లదే ముఖ్య పాత్ర జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ బాధ్యత వీరిదే. తరచూ గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహిస్తూ గ్రామాల్లో త్రాగునీరు పారిశుద్ధ్య పనులు చక్కదిద్దడం లాంటి పనులు చూడాల్సిన బాధ్యత వీరిపైనే ఉంది. ప్రస్తుతం వర్షాకాలం ఎలాంటి అంటువ్యాధులు ప్రబల కుండ ఎప్పటికప్పుడు కార్యదర్శులను జాగ్రత్త పరచాల్సిన విధులు వీరే నిర్వహించాలి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమ పథకాల లక్ష్య సాధన సాధించడంలోనే వీరిదే భూమిక. ఇవే కాకుండా కార్పొరేషన్ రుణాలు ఉపాధి హామీ లక్ష్య సాధన చేసుకోవడం హరితహారం పర్యవేక్షించడం ఇలా పలు పనుల్లో వీరి భాగ్య స్వామ్యామే అధికంగా ఉంటుంది. ఎన్నికల విషయానికొస్తే గ్రామ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుల స్థానాల వారిగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం పోలింగ్ కేంద్రాల గుర్తింపు వచ్చిన ఎన్నికల సామాగ్రి సిద్ధం చేయడం లాంటి వాటిలో దగ్గరుండి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రకటన వెల్లవడితే పని భారం మరింత పెరగానుంది. సర్పంచ్ ఎంపీటీసీ సభ్యుల రిజర్వేషన్ల కేటాయింపులు నామ పత్రాల స్వీకరణ వంటి ప్రక్రియలో ఎంపీడీవో లే కీలకం వీటన్నిటి నేపథ్యంలో ప్రభుత్వం ఎంపీడీవోను ఖాళీ భర్తీకి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

### ఇన్చార్జిల పాలనతో కుంటుపడుతున్న అభివృద్ధి..
**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి**



అనంతగిరి మండలం పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడం,ఇన్చార్జి అధికారులు ఉండడంతో మండల అభివృద్ధి కుంటుపడుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ఆరోపించారు. ఇంచార్జ్ ఎంపీడీవో, ఇన్చార్జి ఎం పి ఓ, లే ఉండడం వీరికి రెండు చోట్ల విధులు ఇవ్వడంతో పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారని ఆయన తెలిపారు. దీంతో గ్రామాలలో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏదైనా పని నిమిత్తం ఎంపీడీవో కార్యాలయానికి వెళితే అధికారులు ఉండటం లేదన్నారు. పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాలలో కూడా సంబంధిత అధికారులు పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, దీంతో దోమలు వ్యాప్తితో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో అధికారులను ఏర్పాటు చేయాలి.

HFS | Hiranandani Financial Services

**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021,
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076,
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022) 25763623. CIN No.: U65999MH2017PTC291060

**స్వాధీనతా ప్రకటన**
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) అనుబంధం-IV

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకముందు "HFS" గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత (లు)/ హామీదారు(లు)లను నోటీసు నందు తెలియజేయబడిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒకవేళ జరిపినట్లయితే HFS వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు / చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | కస్టమర్ ఐడి 53464 క్రింద రుణ మంజూరు రుణ ఖాతా నెం.: 4375034101016490, 1. న్యూ ఫ్యాన్సీ బెడ్ వర్క్స్ (రుణగ్రహీత) 2. షేక్ అద్నాన్ మన్సూరి (సహ-రుణగ్రహీత) 3. నస్రీన్ బాను (సహ-రుణగ్రహీత) మరియు క్ర.సం. 1 చిరునామా: ఇ.నెం. 19-10-1281, పురాణపూల్ క్రాస్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500006 మరియు ఇంటి నెం. 19-2-25/ఎ/31/సి, సత్తర్ బాగ్, మిస్రిగంజ్, సత్తర్‌బాగ్ మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500064. క్ర.సం. 2 & 3లకు చిరునామా: ఇ.నెం. 19-2-25/ఎ/31, సత్తర్ బాగ్, బహదూర్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500064. | టిఎస్, హైదరాబాద్, మిస్రిగంజ్, సత్తర్‌బాగ్ వద్ద గల 29.26 చ.మీ.లకు సమానమైన లేదా 35.00 చ.గ.ల విస్తీర్ణము, మున్సిపల్ నెం. 19-2-25/ఎ/31/సి (పిటిఐఎన్ నెం. 1101903195) (మున్సిపల్ నెం. 19-2-25/ఎ/31 గల పాత ఇంటి భాగము) గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** ఇ.నెం. 19-2-25/ఎ/31 యొక్క భాగము, **తూర్పు:** 20'-0" వైడ్ సబ్ రోడ్, **పడమర:** ఇ.నెం. 19-2-25/ఎ/31 యొక్క భాగము. భూమికి కల్పబడిన లేదా భూమికి కల్పబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన దానిపై ప్రస్తుత మరియు భవిష్యత్‌లో ఉంటే నిర్మాణాలతో పాటు. | 25.04.2025 రూ. 20,31,647/- (రూపాయలు ఇరవై లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల నలభై ఏడు మాత్రమే) | 10.07.2025 |

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేది: 15.07.2025
సం/-
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్

**హైదరాబాద్, జూలై 14 (నినాదం):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం అమ్మవారి రంగం భవిష్యవాణి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్‌తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ డిస్టిక్ కలెక్టర్ దాసరి హరి చందన, సనత్ నగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కోటా నీలిమ, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# బస్తీల్లో పేరుకుపోయిన సమస్యలు


### మైనంపల్లి చొరవతో కదిలిన అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై14,(నినాదం):** మల్కాజిగిరి డివిజన్ ముస్లిమ్ బస్తీల్లో చాలా కాలంగా సమస్యలు పేరుక పోయాయని స్థానికులు డివిజన్ కాంగ్రెస్ నాయకుల దృష్టికి తెచ్చారు. ప్రధానంగా మంచి నీరు సరఫరా లోపాలు, బోర్లు పని చేయకపోవటం, బస్తీలో సిసి రోడ్లు లేవు, అస్తవ్యస్థంగా పెరిగిన చెట్లు.. వంటి సమస్యలతో బస్తి వాసులు అవస్థలు పడుతున్నారని వివరించారు. ఆక్కడి సమస్యలను. డివిజన్ అధ్యక్ష్యుడు సంపత్ కుమార్ గౌడ్ మైనంపల్లి హనుమంత రావు దృష్టికి తీసుక పోగా వెంటనే ఆయన సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.
ఈ సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరడంతో అధికారులు సానుకూలంగా స్పందించి పనులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌసూదిన్ భాయ్, శ్రీకాంత్ ముదిరాజ్, మక్బూల్ భాయ్, ఇక్బాల్ భాయ్, చారి ఏగొండ, అసిమ్ పాల్గొన్నారు.

# అదృశ్యమైన ఆర్మీ జవాన్

### 3 రోజులుగా గాలింపు చర్యలు
### దొరకని ఆచూకీ



**దోర్నకల్/మరిపెడ జూలై 14(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని పూసల తండాకు చెందిన ఆర్మీ జవాన్ మూడు నవీన్ 2021 సంవత్సరంలో ఇండియన్ ఆర్మీలో చేరి దేశ రాజధాని ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్నాడు. 2023లో దంతాలపల్లి కి చెందిన సరితను వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు సంతానం కలరు. నవీన్ ఇటీవల తన భార్య సరితకు శస్త్ర చికిత్స నిమిత్తం తన సొంత కారులో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో గాల్బ్లాడర్ ఆపరేషన్ చేయించాడు. సరిత ఆసుపత్రిలోనే ఉండగానే ఏం జరిగిందో ఏమో కానీ భార్య సరితకు చెప్పాపెట్టకుండానే ఆసుపత్రి నుండి వెళ్లిపోయాడు. ఆసుపత్రిలో ఉన్న భార్య బంధువులతో పూసల తండాకు చేరుకుంది.కానీ భర్త ఇంట్లో లేకపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. బంధువులంతా ఆరా తీయగా తాను ప్రయాణించిన కారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం డ్యాం వద్ద ఉందని విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శ్రీశైలం చేరుకుని నవీన్ కోసం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అక్కడి పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టినారు.ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ రక్షణలో పాటుపడుతున్న ఆర్మీ జవాన్ కనిపించకపోవడంతో ఆ పూసల తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో..
# ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసిటిఈ అట్లా వారి సౌజన్యంతో సివిల్ ఇంజనీరింగ్ హ్యూమానిటీస్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో జరిగే ఆరు రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నానో స్పా న్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ చింతకుంట్ల కార్యక్రమానికి సంబంధించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ చింతకుంట్ల మాట్లాడుతూ.... భవిష్యత్తు తరాలవారికి నానో మెటీరియల్తో దృఢమైన సౌకర్యవంతమైన నిర్మాణాలకు తగిన నైపుణ్యాలను ప్రాక్టికల్ గా వివరించారు. నేటి శిక్షణా తరగతులకు నాసిక్ హైదరాబాద్, విజయవాడ ,విశాఖపట్నం, ఖమ్మం, కడప, వరంగల్ ప్రాంతాల నుంచి 51 మంది అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు హాజరైనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సివిల్ విభాగాధిపతి నరేష్ , హ్యూమనేటిస్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ షేక్ ఉమర్ పాషా పర్యవేక్షించారు.

# కోర్టు ఆదేశాలను లెక్కచేయని బిల్డర్

### యథేచ్ఛగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు
### ప్రభుత్వ భూమి, ముస్లీం గ్రేవి యార్డ్ స్తలమంటూ కోర్టులో కేసులు





నోటీసులున్నా పరదల మాటున నిర్మాణ పనులు

**మేడ్చల్ మల్కాజిగిరి, జులై14,(నినాదం):** కాప్రా సర్కిల్ పరిధి శ్రీరామ్ నగర్ కాలనీ, పబ్లిక్ స్కూల్, పక్కన ముస్లీమ్ గ్రేవి యార్డ్ ఉంది. అది ప్రధాన రహ దారి వెంట నిర్మాణం జరుగుతున్న వ్యాపార భవనం ఇల్లీగల్ గా జరుగుతున్నది. ఇది ప్రభుత్వ స్తలమని, తప్పుడు పత్రాలు సృష్టించి, జీహెచ్ఎంసీ అధికారులకు లంచాలు ఇచ్చిన అనుమతులు తెచ్చారనే బలమైన ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కోర్టులో కేసులు కూడ ఉన్నాయి. అవేవి లెక్క చేయకుండ భవనం నిర్మాణం పనులు యథేచ్ఛగా చేస్తున్నారు. ఇది ప్రభుత్వ స్థలమని, 23 గుంటల ముస్లిం గ్రేవి యాడ్ లో బాగామని స్థానిక నాయకులు, ముస్లీమ్ పెద్దలు అంటున్నారు. ఈ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దని, ఏదైనా ఉంటే కోర్టులో చెప్పాలని కోర్టు స్టే విధించింది. అయినా అవేవి లెక్క చేయకుండ బిల్డర్ నిర్మాణ పనులు చేస్తున్నాడు.. దీనిపై ముస్లీమ్ గ్రేవి యాడ్ పెద్దలు హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు ఫైల్ వేయడం జరిగింది. కోర్టు విచారన జరుగుతుంది. మరో పక్క జీహెచ్ఎంసీ సీజింగ్ నోటీసులు ఇచ్చింది. అయినా బిల్డర్ రాత్రికి రాత్రే గోడలు కట్టి కలర్లు వేస్తున్న పరిస్థితి ఇక్కడ జరుగున్నది. దీనిపై నిర్మాణ దారున్ని అడిగితే తనకు పెద్ద పెద్ద వాళ్ళ అండ ఉన్నదని ఉప్పల్ ఎమ్మెల్యే బంధువులు ఇందులో వాటాదారులు గా ఉన్నారని అడిగిన వారిని బిల్డర్ దబాయిస్తు రాత్రి రాత్రే నిర్మాణ పనులు చేస్తున్నారు. పత్రికలు కూడ వరుస కథనాలు రాస్తుండటంతో జిహెచ్ఎంసీ టౌన్ ప్లాన్ అధికారులు పనులు ఆపాలని నోటీసులు జారీ చేయటం జరిగింది. అయినా పనులు జరుగుతున్నాయని అధికారులను మీడియా ప్రతినిధులు నిలదీయడంతో బిల్డర్ పై క్రిమినల్ కేసులు పెట్టి బిల్డింగ్ సీజ్ చేస్తామని కాప్రా జీహెచ్ ఎంసీ టౌన్ ప్లాన్ అధికారి కృష్ణ మోహన్ సోమవారం ప్రకటన చేశారు.



జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణ మోహన్

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
### మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సన్నాహక సమావేశం
### పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**జిన్నారం, జూలై 14 (నినాదం):** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీపీసీసీ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్, జనరల్ సెక్రటరీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు అంతా విభేదాలను పక్కనపెట్టి సమిష్టి కృషితో పని చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల పనితీరు ఆధారంగానే టికెట్ల కేటాయింపు జరుగుతుందని తెల్చి చెప్పారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# కాకి పిల్లకి ప్రాణం పోసి మానవత్వం

### ఆపరేషన్‌తో కాకి కాలు అతికించిన వైద్యులు



**కోదాడ(నినాదం):** మనిషిలో మానవత్వం అన్నది రోజు రోజుకీ మాయం అయిపోతుందని తెలిపే సంఘటనలు రోజురోజుకీ అధికం అవుతున్నాయి. సాటి మనిషి కష్టాల్లో ఉంటే సాయం చేయడం మరచి.. సెల్ ఫోన్ కు పని చెబుతున్నాడు. రీల్స్, ఫోటోలు, వీడియోలు తీసే హడావిడిలో ఉంటున్నాడు. అంతేకాని ఆపదలో ఉన్న వ్యక్తి సాయం చేసి ఆదుకుందాం అన్న మాటని మరచిపోతున్నాడు. ఒక మనిషి పట్ల మరో మనిషి ప్రవర్తించే తీరే ఈ విధంగా ఉంటే మరి అదే మనిషి పక్షులపై ఏ విధంగా ప్రేమగా ఉంటారు...కానీ కొందరు మనుషులలో కూడా మానవత్వం ఉందని మరోసారి రుజమైంది. పక్షులపై ఉన్న తన అభిమానాన్ని మానవత్వాన్ని చాటుకున్న సంఘటన కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణం లోని ఒక ఇంటివద్ద గల చెట్టుపై కాకి గూడుకట్టుకుని 5 పిల్లలని పొదిగింది. ఆదివారం సాయంత్రం ఆ చెట్టుని కొట్టివేసే సమయంలో గూడు కిందపడి కాకి పిల్లలు నేలకు పడ్డ క్రమములో ఒక కాకి పిల్ల కాలు విరిగి బొక్క లు బైటకు వచ్చాయి.ఇంటి యజమాని పడిపోయిన పిల్లలను చేరదీసి పాలుపోసి కాలు విరిగిన పిల్లను వైద్యం కోసం సోమవారం స్థానిక పశువైద్యశాలకు తీసుకొచ్చారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య విరిగిన కాలును పరీక్షించి ఆర్థోపెడిక్ ఆసుపత్రి లో వదిలివేసిన సన్నటి రాడ్స్ తెప్పించి మత్తు మందులు ఇచ్చి కాకి పిల్లకి నొప్పి తెలియకుండా శస్త్రచికిత్స ద్వారా విరిగిన ఎముకల్లో రాడ్ వేసి కాలును విజయవంతంగా అతికించారు.మన సంస్కృతి లో సామాజికంగా అత్యున్నత ప్రాధాన్యత కలిగినది కాకి అయినా మన ముఖ్య కార్యక్రమాల్లో అందరం అవసరం కోసం వాడుకునే వాళ్ళమే అయినా వాటికి ఆపద వస్తే మాత్రం కాకి కదా అని వదిలేసే స్వభావమున్న వారందరికీ భిన్నంగా కోదాడ వాసి ఉపేందర్ కి మాత్రం కాలు విరిగిన కాకి పిల్ల సైతం సృష్టిలో తనవలే ఒక ప్రాణమే అని భావించి తన స్వంత పనులను సైతం వదులుకొని విరిగిన కాలుకు వైద్యం చేయించి ప్రాణం పోసి రక్షించడం ఎంతో అభినందనీయం అని పక్షి ప్రేమికులు కొనియాడారు. ఈ కార్యక్రమములో సిబ్బంది రాజు , చంద్రకళ , అఖిల్ , కర్ణ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల సాధనకు పిఆర్టియు ముందుంటుంది

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**చింతపల్లి, జూలై 14 (నినాదం):** ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం పి ఆర్ టి యు. ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలలో జరుగుతున్నసభ్యత్వ నమోదు కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులకు ఒక విశ్వాసం, ఒక భరోసాలాంటిదని అన్నారు.రాష్ట్రంలో 80 శాతం ఉపాధ్యాయుల సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద సంఘంగా కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. తాను ప్రతి రోజూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నానని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల భర్తీతో పాటు ప్రమోషన్లకై ముఖ్యమంత్రి వద్దకు ఫైలు వెళ్లే విధంగా కృషి చేసినట్టు తెలిపారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, 0 1 0 ద్వారా వేతనాలు, 317 ఫైల్ క్లియరెన్స్ వచ్చే విధంగా ఎంతో కృషి చేసినట్లు ఆయన అన్నారు. పెండింగ్ బిల్లులు కోసం 1200 కోట్లు రిలీజ్ అయ్యేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల180 కోట్లతో మెడికల్ బిల్లులన్నీ క్లియర్ చేయించడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. తమ సంఘం ఉద్యోగ సంఘాలతో జేఏసీ గా ఏర్పడి పెండింగ్ డిఏలు, మెరుగైన పిఆర్సి ఇప్పించడానికి ప్రభుత్వం పై తీవ్ర ఒత్తిడి తెస్తుందని అన్నారు. 2003 ఉపాధ్యాయుల పాత పెన్షన్ కోసం, సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని ఆయన అన్నారు.పాఠశాలలలో ఫ్రీ కరెంట్, స్కావెంజర్ నియామకము పి ఆర్ టి యు కృషివల్లే జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరుడు అంజయ్య, పి ఆర్ టి యు. మండల అధ్యక్షులు పాల్వాయి వాసుదేవ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి బసవరాజ్ శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు మారెడ్డి నారాయణరెడ్డి , రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ,ప్రాథమిక సభ్యులు కృష్ణా రెడ్డి , యాదయ్య, ఝాన్సీ , రమాదేవి , పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేద్దాం.!

### కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి,జులై14,(నినాదం):** 15 సంవత్సరాల పై బడిన అందరికీ చదువు మనందరి బాధ్యత అనే నినాదం తో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే నవ భారత సాక్షరతా కార్యక్రమం(ఉల్లాస్) చదువుకోవడానికి వయసు అడ్డంకి కాకూడదు. వయోజన విద్యా విభాగం వారు చదువుకున్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కనీసం ఇద్దరికి చదువు చెప్పి వారిని అక్షరాస్యులుగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మాచింగ్ బ్యాచింగ్ ఫారం ద్వారా ఒక వాలంటీర్ టీచర్ కు 10 మంది నిరక్షరస్యులను జత చేసి వారి నీ అక్షరాస్యులుగా తీర్చే బాధ్యత మనందరిది. నిరక్షరాస్యుల వివరాలు సేకరించి వాటిని ఉల్లాస్ ఎడ్యుకేషన్ ఆప్ లో నమోదు చేయవలసి ఉంది. నిరక్ష రాస్యులు అందరిని ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులను చేయాలి అని 82.49% వున్న మన మేడ్చల్ జిల్లా అక్షరస్యత 100% వచ్చేలా అందరు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ అక్షర యజ్ఞం లో అందరు భాగస్వామ్యులు కావాలి అని తెలిపారు.

## గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శిని సన్మానించిన మేరు కులస్తులు



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 14 (నినాదం) : నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అనుబం ధమైన గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గట్ల శ్రీనివాస్ ను మేరు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం నిజామాబాద్ గుమస్తా సంఘం కార్యదర్శిగా ప్రమాణ స్వీకా రం సందర్భంగా ఆయనను మేరు సంఘం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గుమస్తా సంఘం ఎన్నికల్లో గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన గట్ల శ్రీనివాస్ ను మేరు కుల సంఘ ప్రతినిధులు శ్రద్ధా నంద్ గంజ్ లో గుమస్తా సంఘం భవనం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మానంత్ రావు, ప్రధాన కార్యదర్శి కొట్టూరు దేవదాస్ , నగర అధ్యక్షులు మంతెన దశరథ్, జిల్లా కార్యదర్శి గట్ల సరేందర్ ఉన్నారు.

## కల్లు గీత కార్మికుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జెసికి సమస్యలపై వినతి పత్రం



ఖమ్మం,జులై 13(నినాదం): ఖమ్మం జిల్లా గ్రీవెన్స్ డే లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి గారికి పెండింగ్లో ఉన్నటువంటి ఎక్స్రేషియా వెంటనే రిలీజ్ చేయాలని సుమారు 710 మంది కల్లుగీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్రేషన్ అంటే ఎమ్మటే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేడీ భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండం కరుణాకర్ సంఘం నాయకులు బోనెపల్లి సంగయ్య గడ్డమీది వెంకటేశ్వర్లు తాళ్లపల్లి ఉపేందర్ మంగురు ముత్తయ్య మొక్క నాగేశ్వరావు వంగ పవన్ కోటగిరి మల్లయ్య సైదులు మధు రంగయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## బహు జనగణమన పుస్తకా ఆవిష్కరణ



ఖమ్మం,జులై 13(నినాదం): సమాజాన్ని చైతన్య పరిచే ఆయుధం పుస్తకమని కొన్ని పుస్తకాలు సభ్యసమాజానికి మార్గదర్శ కంగా ఉంటాయని అటువంటి మహోన్నత" కవితా సంకలనం "బహుజననగణమన అని బహుజన ఉద్యమకారులు అన్నారు. ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్, రచించిన దీర్ఘ కవిత సంపుటి 'బహుజనగణమన' ను ఈ రోజు స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం సమీపంలో ఫులే దంపతుల విగ్రాహాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు బహుజనులు సమిష్టిగా ఉంటు రాజ్యాధికారం సాధించే దిశగాపయనించాలని బహుజన బావ జాలవాప్తిలో జూలూరిపాత్ర అనిర్వచనీయమని సామాజికఅసమానమలు తొలగి మేమేంతొ మాకంద వాట అని బహుజనులు చైతన్యపరచడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రంగరాజు, ములుక సురేష్ ఆంజనేయులుసంగమేశ్వరరావు, గజేంద్రుల నాగేశ్వరరావు. ముజీబ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలతో కూడిన పదోన్నతలు వెంటనే చేపట్టాలి

**టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**



అళ్లపల్లి జూలై 14 (నినాదం) : రాష్ట్ర ప్రభుత్వం బదిలీలతో కూడిన పదోన్న తులు వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని టిపిటిఎఫ్ ఆళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపెయిన్లో వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ,పాఠశాలల విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. మైలారం జిపిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్,పీఈటీ పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, కేజీబీవీలలో పని చేస్తున్న సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇచ్చి వారి పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని,గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టి లను వెంటనే రెగ్యులర్ చేయాలని,రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు పెండింగ్ డిఏలను వెంటనే చెల్లించాలని,పిఆర్సి ఫిట్మెంట్ను ప్రకటించి అమలు చేయాలని,ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్నింటిని క్లియర్, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను మంజూరు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని ఉపాధ్యాయుల పెండింగ్ లో ఉన్న రెగ్యులరైజేషన్,ప్రొబేషన్ డిక్లరేషన్లకు సంబంధించిన ఆర్డర్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, కార్యకర్తలు,ఉపాధ్యాయులు వీరన్న, సోమ్లా, భావ్ సింగ్,నెహ్రూ,రవి,సాంబశివరావు,రామయ్య,శ్రీను,కుమార్ రాజా,,రమేష్,చిన్న పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సాధనే ప్రభుత్వ లక్ష్యం

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

**రూరల్ సెగ్మెంట్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు**

**కలెక్టర్‌తో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ**



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 14 (నినాదం): మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. బోర్గం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, లోన్ బీమా, బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ చేపట్టిన వెనువెంటనే ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. మహిళల ఉచిత ప్రయాణ చార్జీలను ప్రభుత్వమే భరిస్తోందని, 18 నెలల కాలంలోనే ఆర్టీసీకి రూ. 6500 కోట్లు చెల్లించిందని అన్నారు. మహిళా సాధికారతను కేవలం నినాదానికే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేసి చూపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలను లబ్దిదారులుగా ఎంపిక చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను వారి పేరిట మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. స్వశక్తితో మహిళలు సాధికారత దిశగా పయనించేలా సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, మహిళా శక్తి బజార్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులు, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక అంశాలలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తూ వారి ఆర్థిక పురోగతికి బాటలు వేస్తోందని అన్నారు. ఏటా రూ. 25 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. కేవలం ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా రాజకీయ రంగంలో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామని తెలిపారు. కలెక్టర్ టీ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేస్తోందని అన్నారు. జిల్లాలోని 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 5781 మహిళా సంఘాలకు రూ. 5.91 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా, బీమా లోన్, బ్యాంకు లింకేజీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వివరించారు. ప్రమాద బీమా అమలు వల్ల బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం వర్తించడంతో పాటు మహిళా సంఘం యధావిధిగా కొనసాగేందుకు బీమా దోహదపడుతుందని అన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, సొసైటీల చైర్మన్లు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే ఇవ్వాలి

**ఫిక్స్ వేతనం రూ.10000 అమలు చేయాలి**



ఖమ్మం,జులై 13(నినాదం): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వంట బిల్లులు పెండింగ్ లో ఉన్న పారితోషకాలు వెంటనే రిలీజ్ చేయాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి రమ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో పిన్నింటి రమ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవతి రెడ్డి 2023 సమ్మె సందర్భంగా సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తే మధ్యాహ్న భోజన కార్మికులకి అందరికీ ఫిక్స్ వేతనం 10000 అందజేస్తామని మధ్యాహ్న భోజనానికి సరుకులు కోడిగుడ్లు అన్ని ప్రభుత్వం సప్లై చేస్తుందని వంట సెడ్స్ నిర్మిస్తుందని హామీ ఇచ్చారని కానీ నేటికీ రెండు సంవత్సరాలు కాలం అవుతున్న ఇచ్చిన హామీ అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారానికి మూడు కోడిగుడ్ల ప్రభుత్వం సరిపోను బడ్జెట్ ఇవ్వాలని రోజుకు రెండు కూరలకు సరిపోను డబ్బులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపేందర్ సిఐటియు జిల్లా నాయకులు రాందాస్ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకులు చిర్ర రాజ్యం రాధమ్మ స్వప్న, సుగుణ, తిరుపతమ్మ, సుహాసిని, అరుణ, రజిని, తదితరులు పాల్గొన్నారు. ధర్నా చేయకు నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. డిమాండ్లు అన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తానని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## గొల్లపాడు నిర్మాణం వల్ల ప్రజలకు నష్టం లేకుండా చూడాలి

**మాజీ కార్పొరేటర్ తోట రామారావు**



ఖమ్మం,జులై 13(నినాదం): ఖమ్మం నగర పరిధిలోని 48వ డివిజన్ లో ప్రభుత్వ అధికారుల అనాలోచిత దిశగా ముందుకెళుతున్న గొల్లపాడు ఛానల్ కాలువ నిర్మాణం పై ఉవెత్తున ఆందోళన చేస్తున్న డివిజన్ ప్రజల తరపున న్యాయం చేయాలని గ్రీవెన్స్ డే లో అందుబాటులో ఉన్న ఖమ్మం జాయింట్ కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యపై మాజీ కార్పొరేటర్ తోటరామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రి నుంచి మామిళ్ళగూడెం, సారథి నగర్,చాపల హౌస్ మీదుగా వచ్చే మురుగునీరు వెళ్ళే పాత కాలువను వెడల్పు చేయకుండా మరో కొత్త కాలువ నిర్మాణాన్ని 46వ డివిజన్ లో నుంచి డివిజన్ కింది భాగానికి కాకుండా 48వ డివిజన్ పై ఎత్తు భాగం %ఖీజ×% వైపు మళ్లించే దిశగా చేస్తున్న నిర్మాణం వల్ల పద్మావతి నగర్, వెంకటేశ్వర నగర్, బొక్కల గడ్డ , బీరప్ప గుడి ప్రాంతలు మురుగునీటితో జలమయమవుతాయని ఇప్పటికే మున్నేరు నీటి ప్రవాహంతో గత కొన్ని సంవత్సరాలగా ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతున్న విషయం అధికారులకు తెలుసునని వర్షాకాలం వస్తే మా గుండెల్లో భయాందోళనతో ముప్పు ఎటువైపు నుంచి వస్తుందని ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో అధికారులు అనాలోచితంగా తీస్తున్న గోళ్లపాడు ఛానల్ కాలువ నిర్మాణంతో మాకు ఆస్తి నష్టం తో పాటు ప్రాణం నష్టం కూడా ఉందని వేలాది కుటుంబాలు ఇంటిల్లిపాది రోడ్డుపై బైఠాయించి ధర్నా చేయడం జరిగింది. డివిజన్ కార్పొరేట్ గా మీరు స్పందించిన ఎడల వేలాది మా కుటుంబాలు నిరసన దిశగా ముందుకెళ్తామని వారు హెచ్చరించిన దరిమెల ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ గ్రీవెన్స్ లలో ఈ సమస్యకు పరిష్కారం చూపించే దిశగా న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కావున అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. ఈ గ్రీవెన్స్ లో ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు,చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా,కునుపూరి మహేష్, కునుపూరి మధు రవీందర్, ప్రభాకర్, బాధిత కుటుంబాలు పాల్గొనడం జరిగింది.

## వర్షాలు కురవక ధీనంగా రైతన్నల ఎదురుచూపు

**మొక్క దశలోనే ఎండిపోతున్న మొక్కజొన్న చేలు**

**ఇంకా మొలవని వరి నారు**







గుండాల, జూలై 14(నినాదం): ఆరుగాలం కష్టపడి విత్తనాలు చల్లి, అవి మొలకెత్తాక ఎరువులు వేసి పంటను కన్న బిడ్డలవలె రైతన్న తన చేనును సాకుతాడు. కొంత కాలం వర్షాలు సమృద్ధి గా కురిసి పంట చేతికి అందగా, మరి కొంత కాలం అతి వృష్టితో పంటను నష్టపోతూ రైతు తన వ్యవసాయాన్ని కొనసాగి స్తాడు. ఈ సంవత్సరం అన్ని కాలాల కంటే విరుద్ధంగా వేసవి కాలం మే నెలలోనే విపరీతంగా వర్షాలు కురిసాయి. కానీ అసలుసిసలైన వర్షాకాలంలో మాత్రం రైతులతో వరుణుడు దోబూచులా డుతూ వర్షాలు కురిపించకపో వడంతో రైతుల గుండెలు గుబే లుమం టున్నాయి. చెరువు లన్నీ పోయిన నెల జూన్ లోనే నిండు కుండలా నిండా ల్సి ఉండగా ఇంకా బోసిపోయి దర్శనమిస్తున్నాయి. వారం రోజుల నుండి వర్షాలు కురవకపో వడంతో మొలకెత్తిన మొక్కజొన్న చేలు ఎండు దశకు చేరుతుండ డంతో రైతులు ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతు న్నారు. ఇక వరి నారు పోసిన రైతుల పరిస్థితి వర్ణనాతీతం. కొన్నిచోట్ల వరి నారు మొలకెత్తి నీరు లేక ఎండిపోతుందని, బోరు ద్వారా నీరు పెట్టాల్సి వస్తుందని పలువురు రైతులు తమ బాధను వెలిబుచ్చుతున్నా రు. మండలంలో సుమారు నలభై వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. దీంతో వరుణుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురువాలని రైతులు రోజు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



ఖమ్మం, జూలై 14(నినాదం): ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.సింగరేణి మండలం గుడితండా గ్రామానికి చెందిన కొత్తూరి వీరమ్మ తనకు స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం జెడ్పీ కాలనీకు చెందిన సరికొండ జానకి రామరాజు తమ ఇంటి నెంబర్ పై వేరే వారి పేరు వస్తున్నదని, తమ ఇంటి నెంబర్ పైన తమ పేరు వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం చీమల పాడు గ్రామానికి చెందిన పాటి అనంత రాములు సర్వే నెంబర్ 154/2 నందు గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం వైఎస్సార్ కాలనీకు చెందిన బి.ప్రవళిక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఇక్కడ అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మధిరకు రాస్తూ వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీ ఏరియాలో పర్యటించిన రేణుక అక్షర

**డ్రైనేజీ సమస్యలపై ఆగ్రహం**



మణుగూరు జూలై 14 (నినాదం): మణుగూరు మున్సిపాలిటీ ఏరియా బాపనకుంట్ల పాత మణుగూరు ఏరియాలో సోమవారం రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు విస్తృతంగా పర్యటించారు. బాపనుకుంటా పాత మణుగూరు ఏరియాలో సైడ్ కాలువలు డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయినట్లు వారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు బాగోగులు తెలుసుకొని వారు పడుతున్న ఇబ్బందులను ఏ కరువు పెడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్షర మహిళ సభ్యులు మాట్లాడుతూ సైడ్ కాలవలు పూడికతీతలు సరిగా లేవని డైలీ వచ్చే చెత్త వాహనం వచ్చే దిక్కేలేదని, దీంతో ఈ ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరిగి చెత్త చెదారం డ్రైనేజీలో దర్శనమిస్తున్నట్లు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలము కావడంతో వర్షపు నీరు అంతా డ్రైనేజీలో పొంగిపొర్లి ఇళ్లల్లోకి వస్తున్నట్టుగా వారు పేర్కొన్నారు. దీంతో బాబనుకుంట ప్రాంతంలో ఇళ్లల్లో ఇంటిముందు చిత్తడి చిత్తడిగా బురద మయంగా మారి ఈగలు దోమలతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై స్థానికులు మున్సిపల్ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తాగునీరు కలుషితమై సేవించడం వలన పిల్లలు మహిళలు వృద్ధులు అనేక వ్యాధులకు లోనై నానా అవస్థలు పడుతున్నట్లు వారి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి బాబనుకుంట ఏరియాలో డ్రైనేజీ వ్యవస్థలు సైడ్ కాలువలను పరిశుభ్రపరచాలని లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డి రేణుక, నాంపల్లి రమణ, డేరంగుల సుజాత, కుక్కల గౌతమి, రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐటీసీ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మణుగూరు జూలై 14 (నినాదం): భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీ వారి సౌజన్యంతో మణుగూరు అశ్వాపురం మండలంలో సోమవారం జెడ్పీ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో అశ్వాపురం, మణుగూరు మండలంలో గిరిజన నిరుపేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసే ఉద్దేశంతో, ఐ టి సిఫ్యాక్టరీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేసిన తడువుగానే భావించి వెంటనే సైకిలను మంజూరు చేయడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రెండు మండలాల్లో కలిపి 300 సైకిళ్లు అందజేయడం జరిగిందని అని పేర్కొన్నారు. ఈ సైకిల్ విలువ ఒక్కొక్కటి 5000 రూపాయలు ఖరీదు చేస్తుందని, మొత్తం 300 సైకిళ్ళు 15 లక్షల రూపాయలు హెచ్చించి విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. నిరుపేద విద్యార్థులు గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలకు రావడం సైకిల్ ద్వారా సులభతరం అవుతుందని ఆయన అన్నారు. అలాగే అశ్వాపురం మండలంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచితంగా 70 సైకిళ్లువిద్యార్థినిలకు ఉచితంగా అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వము విద్యా వ్యవస్థ మీద ప్రత్యేక దృష్టి సారించిందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను విశాల పాఠశాల ప్రాంగణాలు చక్కని తరగతి గదులు పౌష్టికాహారము ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ లాంటి మరెన్నో సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి అవకాశాలను నిరుపేద గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీ మేనేజర్ చంగల్ రావు, మరియు స్థానిక తాసిల్దారు అద్దంకి సరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

**రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా**
**రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం**
**అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతికి కృషి**
**మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి**



**అమరావతి,జూలై14(నినాదం):** ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు- చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ-మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ-మ్‌లు ఏర్పాటు- చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్ల వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్కిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## జస్టిస్ గవాయ్‌కు
## స్వల్ప అస్వస్థత

**న్యూఢిల్లీ,జులై14(నినాదం):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట, చెన్నై- 600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని భౌతికముగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ జె విజయ రాజు ..రుణగ్రహీత, 2. శ్రీ జె మేరీ ..సహ రుణగ్రహీత అందరి నివాసం: ఇం.నెం. 3-19, గోపవరం గ్రామం, మహానంది మండలం, నంద్యాల- 518583. LAN No: AP/KUR/KURL/A000000508 | 20-12-2023, రూ.12,11,935/- (రూపాయలు పన్నెండు లక్షల పదకొండు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు మాత్రమే) | 12-07-2025 | 08-07-2025 |
| | ఆస్తి వివరణ: నంద్యాల ఎస్.ఆర్.ఓ & ఆర్.ఓ. కర్నూల్, కర్నూల్ జిల్లా, నంద్యాల, మహానంది మండలం, గోపవరం గ్రామం & జి.పి. వద్ద ఉన్న సర్వే నెం.370లోని 145.2 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-19 యావదాస్తి. సరిహద్దులు: 1306-8 చ.అ.లు. తూర్పు: జయమ్మ ఇల్లు, పశ్చిమం: వి. నరసింహులు ఇల్లు. ఉత్తరం: వి. యేసేబు ఇల్లు, దక్షిణం: రాస్తా & ఓపెన్ సైట్. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును.

ప్రదేశం: కర్నూలు, తేది: 15-07-2025 సం/- అధీకృత అధికారి- హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


# మామిడికాయల లారీ బోల్తా

**తొమ్మిది మంది దుర్మరణం**
**గటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి**



**అన్నమయ్య జిల్లా,జూలై14(నినాదం):** అన్నమయ్య జిల్లాలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బోల్తా పడి తొమ్మిది మంది మృతిచెందారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలోని రెడ్డిపల్లె చెరువుకట్టపై చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి చెరవుకట్టపై బోల్తా పడింది. లారీ బోల్తా పడటంతో 10 మంది కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యులు వారి పరిస్థితిని సమీక్షించి చికిత్స అందిస్తున్నారు. తొమ్మిదిమంది మృతుల్లో ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు సబ్బరత్న(45), చిట్టె-(25), గజ్జల లక్ష్మీదేవి (36), రాధ (39), వెంకట సుబ్బ(37) గజ్జల రమ(42), మణిచం(38), గజ్జల దర్గ(32), గజ్జల శీను(33) గుర్తించారు. మృతులు రైల్వేకోడూరు మండలం సెట్టిగుంట వాసులుగా గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతం మొత్తం విషాదకరంగా మారింది. సమాచారం అందగానే ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నవెరీదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు-చేసుకుందని అధికారులు సీఎంచంద్రబాబుకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె

**-సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**



**గుంటూరు,జూలై14(నినాదం):** ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమా మహేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక పర్యాయములు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లే కార్డులు పట్టు-కొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంఎ÷-లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పి రాము, కేదార్నాథ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వయసుపై పేర్ని వ్యాఖ్యల దుమారం

**తీవ్ర అసహనంలో వైకాపా నేతలు**
**రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవి**
**కుట్రలు చేసే కు సంస్కృతి వారిది**
**మాజీమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శలు**



**అమరావతి,జూలై14(నినాదం):** సీఎం చంద్రబాబునాయుడపై పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యల వెనుక కుట్ర ఉందని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం తాను అధికారంలోకి రాలేనని జగన్ ఆందోళనగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ వెరీహన్ రెడ్డి , వైసీపీ నేతల వ్యాఖ్యలపై యనమల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వయస్సు 76 సంవత్సరాలు అని.. ఆయన ఎన్ని రోజులు బతుకుతారని.. ఎన్ని రోజులు సీఎంగా కొనసాగుతారంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై యనమల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జగన్, వైసీపీ నేతలు తీవ్ర అసహనంలో ఉన్నారని తెలస్తోందని అన్నారు. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు చంద్రబాబు లేదా టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు ప్రయత్నించే అవకాశం అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలలో జగన్ క్రూర రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అధికారం కోసం వైఎస్ కూడా తన హయాంలో హైదరాబాద్ పాతబస్తీలో కల్లోలం సృష్టించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలు పీవీ నరసింహారావు, నేదురుమల్లి, విజయభాస్కర్ రెడ్డి వంటి వారిని వైఎస్ రాజకీయ వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. వైఎస్, జగన్ రాజకీయాల కోసం, అధికార పీఠం కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. తనపై ఉన్న 11 క్రిమినల్ కేసులతో జైలులో ఉన్న సమయంలో సహాయం చేసిన తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను కూడా జగన్ రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తల్లి, చెల్లిని కూడా రాజకీయంగా తొలగించాలన్న కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ జైలులో ఉన్న సమయంలో అతని కోసం కష్టపడినప్పటికీ వారికి వ్యతిరేకంగా తన స్వప్రయోజనాల కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని యనమల రామకృష్ణుడు దుయ్యబట్టారు. వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోందని యనమల మండిపడ్డారు.

## నిరాశా నిస్పృహల్లో జగన్, వైకాపానేతలు

**-అందుకే కారుకూతలు కూస్తున్నారు : దేవినేని**

**విజయవాడ, జూలై14(నినాదం):** జగన్, వైసీపీ నేతలు తీవ్ర ఫస్ట్రేషన్‌లో ఉన్నారని.. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు మండిపడ్డారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డిపై దేవినేని ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌మోన్ రెడ్డి, వైసీపీ నేతలకు ఏం పోయే కాలం వచ్చిందని దుయ్యబట్టారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అని ఆరోపించారు. అహంకారం, మదం, ఒళ్ళు బలుపుతో చంద్రబాబు నాయుడు వయస్సుపై, స్పీకర్ అయ్యన్న, కొల్లు రవీంద్రలపై పిచ్చికూతలు కూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలకు ప్రజల్లోకి వెళ్లే దమ్ము ధైర్యం లేక పార్టీ మీటింగ్‌లు, ప్రెస్‌మీట్‌లు పెట్టి పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. ఇటు-వంటి మాటలు మాట్లాడి జైల్లో పెడితే సానుభూతి పొందవచ్చు అని అనుకుంటు-న్నారన్నారు. ఇటు-వంటి వ్యాఖ్యలపై సంబంధిత శాఖల పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిలో కొత్త బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- శుభసూచకమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

## పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడలేదు

**-కేంద్రమాజీమంత్రి అశోక్ గజపతి రాజు**

**విజయనగరం,జులై14(నినాదం):** తానెప్పుడూ పదవుల కోసం వెంపర్లాడలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అయితే ఏ పదవి తీసుకున్నా బాధ్యతగా పనిచేశానని అన్నారు. గవర్నర్‌గా తన పేరును సిఫార్సు చేసిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గోవా గవర్నర్‌గా నియమితులైనట్లు వార్తల నేపథ్యంలో ఆయన స్పందించారు. అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చినప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉందని అన్నారు. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని అశోక్ గజపతిరాజు అన్నారు. తను ఏ పదవి చేపట్టినా బాధ్యతాయుతంగా,నిస్వార్థంగా పనిచేస్తానన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

**ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ**
**చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం**
**నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు**



**న్యూఢిల్లీ/అమరావతి,జులై14(నినాదం):** ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ-కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్, కార్తికేయ మిశ్రా,కె.కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు. పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడ మేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ,ఉద్యానవనాలు, ఓడరేవులు,మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

# కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం

**అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం**
**మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**ఒంగోలు,జూలై14(నినాదం):** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మంత్రి డీబీవీ స్వామితో కలిసి పర్యటించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. 33/1 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. కుట్రలు, కుతంత్రాలే ధ్యేయంగా వైకాపా వ్యవహరిస్తోందని విమర్శించారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అన్నారు. ఇకపోతే పేర్ని వ్యాఖ్యలు దుర్మార్గమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని,ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా విద్యుత్ కొరతను అధిగమించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రి డీబీవీ స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగితేనే జగన్ కుట్రలను ఛేదించగలమని చెప్పారు. అరాచకం-విధ్వంసంతో జగన్ చేసే కుట్రలను అభివృద్ధి-సంక్షేమంతో తిప్పికొడతామన్నారు.

## తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం

**-హిసానర్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా దగ్ధం**

**తిరుపతి, జులై 14(నినాదం):** రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులో ఉన్న హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగీ పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి వచ్చిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. ప్రయాణికులను రైల్వే స్టేషన్‌లో దింపిన తర్వాత ట్రైన్ యార్డులోకి వచ్చింది. ఈ క్రమంలో ఇంజిన్ వెనుకవైపు ఉన్న బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అక్కడ పక్కనే మరో ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగికి మంటలు వ్యాపించాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కానీ, ఆ లోపే హిస్సార్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా కాలిపోయింది. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగ్ పాక్షికంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ప్రమాదం కారణంగా ఇతర రైళ్లకు ఎలాంటి నష్టం జరగలేదన రైల్వే పోలీసులు తెలిపారు. ఘటనపై మరింత దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.

## అశోకగజపతిరాజుకు చంద్రబాబు శుభాకాంక్షలు

**-గవర్నర్‌గా నియమించినందుకు రాష్ట్రపతి, ప్రధానిలకు కృతజ్ఞతలు**

**అమరావతి,జూలై14(నినాదం):** గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## అంతర్జాతీయప్రమాణాలతో విశాఖ పోర్ట్ : కేంద్రమంత్రి

**విశాఖపట్నం,జులై14(నినాదం):** ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో విశాఖపట్నం పోర్ట్ ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. విశాఖకు వచ్చిన ఆయన సోమవారం 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారి-టైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి -టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు.

## అటవీశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**అమరావతి,జులై14(నినాదం):** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సోమవారం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ శాఖలో జనరల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 691 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. జులై 16 నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని వివరించింది. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీ ఆఖరు అని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొంది.

## అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?




గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమిక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రా సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.

ఎడిటోరియల్

## దిగులు బావి

అతడు బాధల తట్టను నెత్తిన ఎత్తుకొని
దినమంతా మట్టితో ముచ్చటిస్తాడు
సదా సమస్యల కొలిమిలో కాలిపోతూ
చెదిరిన కలల బూడిదను రాల్చుతుంటాడు
చెమట చుక్కలను అంగట్లో అమ్ముకుంటూ
బత్కు బండిని భారంగా లాగుతుంటాడు

ఒకే గర్భ గుడి మా ఇద్దరికి ఊపిరి పోసినా
అక్షరాలు నా బత్కుని పచ్చని పైరుని చేస్తే
తమ్ముని లైఫ్ ని ఎండిన ఏటిగడ్డ జేసినయ్
తనని ఈడ్చుకెల్లి నేను బడిలో ఇడ్శిపెట్టినా
లంగా సవాసాలు మోపుజేసుకొని ఊరేగి
గోవ కర్ర , తాళ్ళకు తన తనువుని తాకట్టు పెట్టాడు

పేర్చుకున్న ఆశలన్నీ పెలుసులుగా రాలి
గాజు వక్కలై రోజు నా గుండెకు గుచ్చుకుంటూనే ఉన్నాయి
ఇప్పుడు నాన్న ఇచ్చిన వారసత్వపు తాపీ
తన ఎండిన పేగులకు ఎనగర్రై నిలబడ్తాంది
ఇప్పుడు రుతువులన్నీ తమ్ముని పెయ్యి మీదనే పేరిణీ నృత్య మాడుతున్నాయి

తన జీవితంలోకి ఆమె వసంతమై వచ్చినా
తన బత్కు ఈసమంతైనా ఇగురు పద్దాలే
వాడి కడుపులో రెండు కాయలు కాసి తన మనసును ఇంకా దిగులు బావిలోకి నెట్టింది
తను కాసుల కత్తెరలో ఇరుక్కున్నప్పుడల్లా
నేను ఊత కర్రై ఊపిరి పోస్తూనే ఉన్నాను

తమ్ముడి బతుకు ఒక యుద్ధం లా మారింది
అతను అలసిపోని సైనికుడై శ్రమ ఆయుధాన్ని తిప్పుతూనే ఉన్నాడు
కాలం చెబుతున్న పాఠాలను నేర్చుకుంటూ
సంసార సాగరాన్ని ఈదుతున్నాడు
అవమానాల గరళాన్ని కంఠంలోనే దాచుకుంటూ మౌనమునిలా సాగుతున్నాడు

తాటిపాముల రమేశ్ (తార )
వరంగల్
7981566031

# శరీరానికి రూపం... మనసుకు నూతన విశ్వాసం




ప్లాస్టిక్ సర్జరీ అంటే కొంతమందికి కేవలం అందాన్ని మెరుగు పరచడానికే సంబంధించినదని భావన ఉంది. కాని వాస్తవానికి ఇది వ్యక్తిగత జీవితాలపై విప్లవాత్మక ప్రభావాన్ని చూపగల శాస్త్రశాఖ. జన్మతః లోపాలు, ప్రమాదాల వల్ల కలిగే శారీరక వైకల్యాలు, వ్యాధుల కారణంగా గాయ పడిన శరీర భాగాల పునర్నిర్మాణం వంటి అనేక జీవనోద్ధారక పరిణామాలకు ఇది మార్గదర్శకం. ఈ వైద్య విభాగంలోని సేవల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి సంవత్సరం జూలై 15ను 'నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే'గా జరుపు కుంటున్నారు.

ఈ దినోత్సవాన్ని 2011లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్స్ (%ూూూ×%) చొరవతో ప్రారంభించింది. బెంగళూరులో డాక్టర్ రాజేష్ కేజ్రీవాల్ నేతృత్వంలో జరిగిన తొలి కార్యక్రమం నుంచి ఈ దినోత్సవం నాటిగా దేశ వ్యాప్తంగా వైద్య స్థాయిలో గుర్తింపు పొందిండి. నేటి పరిస్థితుల్లో ప్లాస్టిక్ సర్జరీ అందుబాటు లోకి వచ్చిన విధానం, నిపుణుల కృషి, వైద్య సాంకేతికతల పురోగతి...ఇవి ప్రజలలో విశ్వాసాన్ని పెంచే దిశగా నడుస్తున్నాయి.

ప్లాస్టిక్ సర్జరీ అనే పదం వినగానే "ప్లాస్టిక్ పదార్థం"తో సంబంధం ఉందేమో అనిపించొచ్చు. కానీ ఈ పదం గ్రీకు మూలమైన "ప్లాస్టికోస్" నుండి ఉద్భవించింది, దీని అర్థం "ఆకృతి ఇవ్వగల శక్తి కలిగి ఉండే" అని. అందువల్ల ఇది శరీర భాగాలకు మళ్లీ రూపం ఇవ్వడం అనే అర్థంతో ప్రయోగం లోకి వచ్చింది. ప్లాస్టిక్ సర్జరీలో రెండు ప్రధాన మార్గాలున్నాయి పునర్నిర్మాణ శస్త్ర చికిత్స మరియు కాస్మెటిక్ శస్త్ర చికిత్స. పునర్నిర్మాణం అవసరమయ్యే సందర్భాలలో చీలిక పెదవి, కాలిన గాయాలు, క్యాన్సర్ చికిత్సల తర్వాత శరీర అవయవాల పునర్నిర్మాణం వంటి చికిత్సలు ఉండగా, కాస్మెటిక్ సర్జరీ రూపాన్ని మెరుగు పరచడానికి ఉపయోగ పడుతుంది. ఉదాహరణకు రైనోప్లాస్టీ (ముక్కు సర్జరీ), లిపోసక్షన్, ఫేస్‌లిఫ్ట్, బ్రెస్ట్ ఆగ్మెంటేషన్ వంటి చికిత్సలు వస్తాయి.

భారత దేశంలో ప్లాస్టిక్ సర్జరీ చరిత్ర ఎంతో గొప్పది. సుమారు 2600 ఏళ్ల క్రితమే మహర్షి సుశ్రుతుడు రాసిన 'సుశ్రుత సంహిత'లో రైనోప్లాస్టీకి సంబంధించిన వివరణలు కనిపిస్తాయి. ముఖానికి మళ్లీ ఆకారం ఇచ్చే శస్త్రచికిత్సలు, స్కిన్ గ్రాఫ్టింగ్ వంటి విధానాలు అప్పుడే కనిపించాయి. ఈ శాస్త్రపు మూలాలను ఆధారంగా తీసుకుని ఆధునిక శస్త్రచికిత్సా విజ్ఞానం అభివృద్ధి చెందింది. అంతేకాక, ప్రపంచంలో ప్లాస్టిక్ సర్జరీ పునాది భారత దేశం నుంచే వేసినదన్న అభిప్రాయం కూడా ప్రబలంగా ఉంది.

ఇప్పటి టెక్నాలజీ అభివృద్ధితో మైక్రో సర్జరీ, లేజర్ టెక్నిక్స్, మినిమల్ ఇన్వేసివ్ టెక్నాలజీ ద్వారా చికిత్సలు వేగంగా, తక్కువ అవాంతరాలతో పూర్తి అవుతున్నాయి. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 2 కోట్లకుపైగా ప్లాస్టిక్ సర్జరీలు జరుగు తున్నాయి. వాటిలో దాదాపు 10 శాతం భారత్ లోనే జరుగు తున్నాయన్నది గర్వకారణం. అత్యంత నైపుణ్యం కలిగిన భారత ప్లాస్టిక్ సర్జన్లు కేవలం దేశీయంగా కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందుతున్నారు.

నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా దేశంలోని అనేక ఆసుపత్రులు, వైద్య సంస్థలు ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తాయి. ప్లాస్టిక్ సర్జరీ అవసరమైన వారికి ఉచితంగా సంప్రదింపులు, కొంతమంది అవసరమైన చికిత్సలు కూడా అందిస్తున్నారు. వైద్య విద్యార్థులకు వర్క్‌షాపులు, లైవ్ డెమోలను నిర్వహించడం ద్వారా వారి లోతైన అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయి.

ఈ దినోత్సవం యొక్క మరో ముఖ్య ఉద్దేశం ప్రజలలో ప్లాస్టిక్ సర్జరీపై ఉన్న అపోహలను తొలగించడమే. కొన్ని సందర్భాల్లో నకిలీ వైద్యుల చేత చికిత్సలు తీసుకోవడం వల్ల గాయాల కంటే ఎక్కువ నష్టం జరుగుతోంది. అందువల్ల నిపుణుల సేవలను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో సరైన మార్గదర్శనం తీసుకోవడం అత్యవసరం. దీనికి సంబంధించిన ఖర్చులు, శస్త్ర చికిత్సల అవసరాలు, అందుబాటు, ప్రమాదాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే ద్వారా నెరవేరుతుంది.

ప్లాస్టిక్ సర్జన్లు ఒక సామాజిక బాధ్యతను నిర్వహిస్తూ, రూపాన్ని మాత్రమే కాకుండా జీవితాన్ని మళ్లీ నిర్మించే అవకాశాన్ని అందిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. చర్మం కాలిన చిన్నారి ముఖానికి తిరిగి స్వరూపం ఇవ్వడం, జన్మతః లోపంతో పుట్టిన శిశువుకి సవ్యమైన రూపాన్ని ఇవ్వడం, ప్రమాదంలో గాయపడి ఇంట్లో నిర్బంధితుడైన వ్యక్తికి మళ్లీ సమాజంలో విలీనమయ్యే ధైర్యాన్ని కలిగించడయిది వీరి పని. అందువల్ల ఈ వైద్య విభాగం ఓ వ్యక్తిగత అవసరం కాదుబీ ఇది ఒక సామాజిక ఆశాజ్యోతి.

ఈ దినోత్సవం ఒక్క వేడుక మాత్రమే కాదు. ఇది ఒక అవగాహన వేదిక. ఇది ఒక నివాళి. ఇది ఒక సమాజపు అభివృద్ధిలో వైద్యశాస్త్రం పోషించే పాత్రను గుర్తించే సంఘటన. ప్లాస్టిక్ సర్జన్లు చేస్తున్న సేవలు మనం గుర్తించి, మరింత ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయడం మన సమాజపు బాధ్యత. శరీరానికి రూపం ఇవ్వడం వీరి పనైతే... మనం వారికి గౌరవం ఇవ్వడం మన బాధ్యత.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

## తెలుగు నట దిగ్గజం
### కోట శ్రీనివాసరావు

ప్రముఖ నటుడు, మాజీ ఎమ్మెల్యే, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారి మరణ వార్త యావత్ సినీ ప్రేక్షకులందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకులను అలరించిన కోట శ్రీనివాసరావు గారికి అభిమానులు కోకొల్లలు. కోట అంటేనే హాస్యం, విలనిజం. హాస్యం ఆయన చిరునామా, విలనిజం ఆయన నైజం, నటనలో హాస్యాన్ని పండించడంలో ఆయనది ప్రత్యేక శైలి, కడుపుబ్బా నవ్వించడంలో. క్రూరత్వమైన పాత్రలతో ప్రేక్షకులను భయపెట్టించడంలో కోట తరువాతే ఎవరైనా. ఏ పాత్ర చేసినా తన నటనా పటిమతో రక్తి కట్టించే నటుడు ఒక్కమాటలో చెప్పాలంటే ఓ లెజెండ్. ఆయన నటించిన కొన్ని విలక్షణమైన పాత్రలు శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆయన నటనలో జీవించి అందరిని నవ్వించాడు, ఆయన ఏ వేషం వేసినా ఆ పాత్రకు తగ్గట్టుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సహచర నటుల్లో కూడా ఆయనకు అభిమానుల ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు కోటన్నా నటనకు కోట్లమంది అభిమానులున్నారని. ఆయన నటించిన చిత్రాలలో విలన్‌గా, కమెడియన్‌గా, ఓ మధ్య తరగతి ఫాదర్‌గా ఆయన యాక్టింగ్, డైలాగ్స్ విలనిజానికే వన్నె తెచ్చింది. 'తంబీ, వారీ' అని ఆయన తెరపై పిలిచే పిలుపు. ప్రేక్షకులకు వినసొంపు. నైజాం యాస అయినా ఆయన డైలాగ్స్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటాయి. కొంతమంది అప్రయత్నంగానే ఆయన డైలాగ్స్ చెప్పగలరు. 750 కి పైగా సినిమాల్లో ఆయన చేసిన రోల్స్ కొన్ని డైలాగ్స్ ఎప్పటికి ప్రత్యేకమే. ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు అనేదానికన్నా అందరి గుండెల్లో "కోట" కట్టుకున్నాడు అనడం కరెక్ట్. మొదట్లో హాస్యానికి సంబంధించిన పాత్రలు చేసిన తర్వాత అనుకోకుండా 'గణేష్' సినిమాలో విలన్ పాత్ర రావడం ఆ తర్వాత ఆయనలో ఉన్న అసలు సిసలైన విలనిజం టాలెంట్ బయటపడింది. విలన్ పాత్రలంటే ఎలా ఉండాలో చేసి నిరూపించారు. ఆ సినిమా లోని డైలాగ్ ఇది "నాకైతే చార్మినారున్నంత హిస్టరున్నది". అవును నిజానికి ఆయనకు హిస్టరీ బాగానే ఉంది. ఆయన నటనకు ఫిదా కానిది ఎవరు? ఒకప్పుడు హీరోల కంటే ఎక్కువ అభిమానులు కోట గారికి ఉండేదంటే ఇది నమ్మలేని నిజం కూడా. సాధారణంగా ఒక హీరో డైలాగ్ చెప్తే ప్రేక్షకులు చప్పట్లు కొట్టడం సహజమే కానీ ఒక విలన్ డైలాగ్ చెప్తే ప్రేక్షకులు చప్పట్లు కొట్టడమనేది తెలుగు సినీ పరిశ్రమలో కోట శ్రీనివాసరావు గారికి మాత్రమే సాధ్యమైంది. అంతేకాదు అదే సినిమాలో ఒక రాజకీయ నాయకుడి డైలాగ్ చెప్పి "నేను యాభై కోట్ల కుంభకోణం చేసిన... కాదంటలే! మరి నాకైతే చార్మినార్కున్నంత హిస్టరున్నది'. అని తన విలక్షణమైన నటనతో అందరినీ మెప్పించిన ఘనుడు కోట. ప్రతిఘటన సినిమాలో "యాదగిరి" పాత్రతో ఆయన మంచి నటుడిగా గుర్తింపు రావడమే కాకుండా ఆయనకు నంది అవార్డును ఇప్పించింది. ఆ తర్వాత సినిమా 'అహానా పెళ్లంట' నుండి ఊహించని 'కామెడీ' అనే కోణాన్ని పరిచయం చేసి సామాన్య నటుడి నుండి అసామాన్య నటుడిగా కోట్లాది అభిమానులను సంపాదించుకున్నాడు. ప్రతి పాత్రలో ఆయన నటన ఓ అద్భుతం. ఆ తర్వాత వరుసగా విలన్ పాత్రల్లోనే మెప్పించిన ఆయన. మధ్యమధ్యలో కామెడీ మిక్స్ చేసిన విలనిజంతోనే అలరించి ప్రేక్షకులను మెప్పించాడు. కొన్ని పాత్రలకైతే కోట తప్ప మరెవరూ చేయలేరనే భావన కలిగేదంట అప్పటి దర్శకులకు. అంతెందుకు 'మనీ' సినిమాలో కామెడీ లాంటి పాత్రల్లోనైతే కోటను తప్ప మరొకరిని ఊహించుకోవడం కూడా కొంచెం కష్టమే. 'భద్రం బీకేర్ ఫుల్ బ్రదరు... భర్తగ మారకు బ్యాచిలరు' అనే సాంగ్‌లో కోట నటన వర్ణించలేనిది ఆ పాట ముమ్మాటికీ ఆయన తప్ప ఎవరూ చేయలేరు.

ఆయన తర్వాత వచ్చిన కొంతమంది నటులు ప్రకాష్ రాజ్ జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు సాధించారు కానీ కోట గారు మాత్రం సాధించలేక పోయాడు. అంతకుమించిన వర్సటైల్ లక్షణాలు పుష్కలంగా ఉన్న నటుడు కోట శ్రీనివాసరావు గారికి జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు దక్కకపోవడం బాధాకరమైన విషయం. ఎక్కడో బ్యాంకులో ఉద్యోగం చేసుకుంటూ నాటకాలాడి. ఆ నాటకాల ప్రస్థానం నుండి సినిమాల్లోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా నటుడిగా ఎన్నో ఎత్తులకు ఎదిగి బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయంగానూ తన ప్రస్థానం కొనసాగించి. గణేష్ సినిమాలో "నేను బతకాలి తమ్మి బతకాలి" అన్న డైలాగ్ తో ఫేమస్ అయి. చివరికిదిగో ఇలా తన జీవితానికి టాటా చెప్పి వెళ్లిపోయారు కోట. ఆయన తన నట జీవితంలో అన్ని పాత్రలు పోషించి ఎవరికీ సాధ్యపడని రికార్డులు సాధించారు. కానీ తన కొడుకు అర్థాంతర మరణంతో తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనయ్యారు.

సినిమా ప్రేక్షకులను నవ్వించిన నటులు జీవితంలో నవ్వుతు జీవించలేరనేది నమ్మశక్యం కాని నిజం. ఏది ఏమైనా కోట మృతి టాలీవుడ్ కి తీరని లోటు. కోట శ్రీనివాసరావు లాంటి వైవిధ్యభరితమైన పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించడానికి ఆయన మరోమారు నటకోటావతారం ఎత్తాల్సిందే.



వ్యాసకర్త
కోట దామోదర్
మొబైల్ 9391480475

## ఢిల్లీలోని పలు పాఠశాలలకు
# బాంబు బెదిరింపులు
### అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు

న్యూఢిల్లీ, (నినాదం):దేశంలో బాంబు బెదిరింపులు తమాషాగా



మారాయి. ఢిల్లీలోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు- బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వెల్లడించారు.

## నైపుణ్యమే శక్తి... యువతే దేశ భవిష్యత్తుకు మౌలిక శక్తి!
### ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 15న "ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం" ఘనంగా నిర్వహించ బడుతోంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు, నైపుణ్య శిక్షణపై అంతర్జాతీయ దృష్టిని కేంద్రీకరించే ముఖ్యమైన మౌలిక ఆవశ్యకతను గుర్తుచేసే రోజు. యువతకు తగిన నైపుణ్యాలు అందించకుండా దేశ అభివృద్ధి సాధ్య పడదన్న సత్యాన్ని ఈ సందర్భంగా మరొసారి గుర్తు చేస్తారు.




ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి 2014లో అధికారికంగా ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం సూచించిన తీర్మానానికి 50కి పైగా దేశాలు మద్దతివ్వగా, 2015లో మొదటి సారిగా జూలై 15న ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరిపారు. దీని ప్రధాన లక్ష్యం ౦ యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేలా చేయడం.

ప్రపంచ జనాభాలో యువత (15%-%24 వయస్సు) సుమారు 1.2 బిలియన్లుగా ఉండగా, వారిలో లక్షలాది మంది నిరుద్యోగులు. యునెస్కో నివేదికల ప్రకారం, అనేక దేశాల్లో విద్యా వ్యవస్థలు మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించడంలో విఫలమవుతున్నాయి. దీనివల్ల యువతలో నిరాశ, ఉపాధిలేమి, సామాజిక అసమానతలు పెరుగు తున్నాయి.

ప్రస్తుత వేగంగా మారుతున్న ప్రపంచంలో ౦ డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో నైపుణ్య అవసరం పెరుగుతోంది. యువత ఈ అవసరాలను తీర్చ గలిగితేనే దేశాలు ప్రపంచ స్పర్ధలో నిలదొక్కు కోగలవు. ఈ నేపథ్యంలో నైపుణ్య శిక్షణ విద్యతో పాటు సమన్వయంగా సాగాల్సిన అంశంగా మారింది.

భారత దేశం యువ శక్తితో నిండిన దేశం. అయితే 70 శాతానికి పైగా యువతకు మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలు లేవన్నది ఆందోళనకరాంశం. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం "స్కిల్ ఇండియా మిషన్" ను 2015లో ప్రారంభించింది. "ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన" (%ూవీఖవ్%) ద్వారా కోటి మందికి పైగా యువతకు వృత్తి శిక్షణలు అందించ బడ్డాయి. రంగాల వారీగా ౦ రిటైల్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ సర్వీసులు మొదలైన వాటిలో శిక్షణా కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

కోవిడ్-19 మహమ్మారి అనంతరం నైపుణ్య శిక్షణలో డిజిటల్ మాధ్యమాలు కీలక పాత్ర పోషించాయి. ఆన్‌లైన్ కోర్సులు, వెబినార్లు, వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు యువతకు మరింత అవకాశాలను అందించాయి. ఈ మార్పు శాశ్వతంగానే కొనసాగు తుందనేది నిపుణుల అభిప్రాయం.

యువతకు నైపుణ్యాలు అందించడంలో కేవలం సాంకేతిక అంశాలు కాక, భావ ప్రపంచాన్ని తీర్చిదిద్దే జీవన నైపుణ్యాలు ౦ కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, నాయకత్వం, సామూహిక సమన్వయం వంటి లక్షణాలపై కూడా దృష్టి పెట్టాలి. ఇదే యువతను కేవలం ఉద్యోగార్థులుగా కాక, ఉద్యోగ అవకాశాలను సృష్టించగల శక్తిగా తయారు చేస్తుంది.

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం కేవలం ఒక రోజు ఉత్సవం కాదు. ఇది ఒక ఉద్యమం ౦ దేశభవిష్యత్తు నిర్మాణానికి, సమాజ సమగ్ర అభివృద్ధికి, యువత శక్తిని సద్వినియోగం చేసుకోవడానికి తీసుకోవాల్సిన సంకల్పానికి సంకేతం. యువతకు సరైన దిశలో మార్గనిర్దేశనం చేస్తే ౦ వారు సామాజిక, ఆర్థిక రంగాల్లో అద్భుతంగా రాణించ గలుగుతారు.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

## పూజలు సక్రమంగా
# జరిపించడం లేదు
### రంగంలో భవిష్యవాణి మాతంగి స్వర్ణలత



**హైదరాబాద్,జూలై14(నినాదం):**సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఏవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు- నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

## పశుపక్ష్యాదులను చూసి నేర్చుకోవాలి !

(ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూలై14(నినాదం):** అన్ని జన్మలకన్నా మానవ జన్మ ఉత్కృష్టమైనదం టారు. మాట్లాడగలగడం వల్లనే అలా అని ఉంటారు. మిగతా జంతుజాలంతో పోలిస్తే మనావుడికి మాట్లాడడం, ఆలోచించడం వంటి ఉన్నత లక్షణాలు ఉన్నాయి. పశు పక్ష్యాదుల్లోనూ ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాటి ప్రాణికి సాయపడటం, ఆపదలో ఆదుకోవడం, అండగా నిలబడటం, ఆసరా కావడం లాంటివి చూడవచ్చు. కొన్ని సమయాల్లో పశుపక్ష్యాదుల్లో జన్మతః వచ్చే లక్షణాలు అరుదైనవిగా చూస్తాం. మనిషితో పోలిస్తే అవి ఎంతగా పరిణతితో ఉంటాయన్నది గమనించవచ్చు. ఒక కాకి



మరణిస్తే ఎన్నో కాకులు చుట్టూ చేరతాయి. ఒక చీమ చనిపోతే మరో చీమ మోసుకుపోతుంది. ఒక పక్షి పెట్టిన గుడ్డును మరో పక్షి పొదిగి పిల్లల్ని చేస్తుంది. అలా చేసినందుకు అవి ఏ ప్రతిఫలాన్నీ ఆశించవు.

కానీ బుద్ధిజీవి అనిపించుకున్న మానవుడు అలాంటి సేవలు చెయ్యాలంటే ప్రత్యేకంగా అలవాటు చేసుకోవాలి. లేదా ఇతరులెవరైనా ప్రేరణ కలిగించాలి. ఈ రెండూ కాకపోతే ఆ పని చెయ్యడం వల్ల కొంత ప్రతిఫలమైనా ఉండాలి. ఇది ఎంతవరకు సమంజసమో ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉత్కృష్టమైంది అనిపించుకున్న మానవజన్మ కలిగినందుకు అందరికీ ఉపయుక్తమై పనులు చెయ్యడానికి శ్రద్ధ చూపాలి. దీన్ని బాధ్యతాయుత ఆధ్యాత్మికత అంటారు. అప్పుడే మన జన్మకు సార్థకత ఉంటుంది. స్వార్థం లేకుండా సమాజం కోసం పాటుపడాలి.



# ఆడవి బిడ్డల పండుగ

**తండాల్లో 'సీత్లా' సందడి**
**గిరిజన లంబాడీల ప్రత్యేక సంస్కృతి**
**తరతరాల సంప్రదాయం**
**పశువుల దాటుడు పండుగ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తరతరాలుగా వస్తున్న గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు లంబాడీలు పెద్దపీట వేస్తున్నారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. వారి ఆచార వ్యవహారాలు ప్రత్యేకం. నిజమైన ప్రకృతి ప్రేమికులు బంజారాలు. వీరు జరుపుకునే విభిన్నమైన పండుగ, ఉత్సవం, ఒక్కో ప్రత్యేక సందేశాన్ని ఇస్తాయి. అనాదిగా పశువులపై ఆధారపడి జీవనం సాగించే లంబాడీలు వాటి ఆరోగ్య రక్షణ పరమావధిగా ప్రత్యేక పూజ విధానం తరతరాలుగా ఆచరిస్తున్న ఆచారం. లంబాడీలు పూర్వం వందల సంఖ్యలో పశు సంపదను కలిగి ఉండేవారు. కాలక్రమేణా పశువుల కోసం గడ్డి ఉండే ప్రదేశాలను ఎంచుకుని అక్కడే నివాసం ఏర్పాటు చేసుకునే వారు. అలా తండాలు, గూడేలు ఏర్పడ్డాయి. ఖరీఫ్ పంటలకు ముందుగా జరుపుకునే పండుగ 'సీత్లా' ఈ పండుగ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. సకాలంలో వర్షాలు కురిపించి పిల్లాపాప, పాడిపంటలు, పశు, పక్షాదులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షతో ప్రతి గిరిజన తండాల్లో సీత్లా పండుగ సందడి కనిపిస్తుంది. ఎక్కువగా జూలై మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉత్సవాన్ని ఏదో ఒక మంగళవారం నాడు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. శీత్ల ఉత్సవంపై నినాదం ప్రత్యేక కథనం..



**'సీత్లా' (దాటుడు) పండుగ ఎందుకు జరుపుకుంటారంటే..!**

పూర్వం బంజారాలు పశువులతో మమేకమై జీవనం సాగిస్తున్న క్రమంలో పశువులు వందల సంఖ్యలో గాలికుంటు వ్యాధి బారినపడి మృత్యువాత పడుతుంటే ఒక బంజార కుల పెద్ద కలలో వారి ఏడుగురు దేవతలలో సీత్లాభవానీ ప్రత్యక్షమై నన్ను కొలిచి నా మొక్కు తీర్చినచో మీ సంపదను కాపాడతానని వాగ్దానం చేసిందని చరిత్ర చెప్తుంది. ఈ క్రమంలో ఏడుగురు దేవతలకు ప్రతియేటా పూజిస్తారు. ఆనాటి నుంచి నేటి వరకు గిరిజనుల జీవన విధానంలో విభిన్నమైన మార్పులు చోటు చేసుకున్న సంస్కృతిని మాత్రం మరిచిపోలేదు.

**పండుగ నిర్వహించే విధానం..!**

గిరిజన లంబాడీలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే సీత్లా భవాని దాటుడు పండుగ కోసం ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి నూతన దుస్తులను ధరించి తమ ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేస్తారు. తండావాసులు పశుసంపదను అలంకరణ చేసి పూజా ప్రదేశానికి తీసుకువెళ్తారు. గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఒక చెట్టుకింద ఏడుగురు దేవాతమూర్తుల ప్రతిమలను ప్రతిష్ఠిస్తారు. ఇంటికో ఉల్లిగడ్డ, రూపాయిబిళ్ల, నవధాన్యాలు, కొబ్బరికాయలను సమర్పిస్తారు. అక్కడే ప్రత్యేక పూజలు చేసి మేకలు బలి ఇస్తారు. బలి ఇచ్చిన మేకలు, కోళ్ల రక్తంతో తడిపిన నవధాన్యాలను పశువులపై చల్లుతారు. అనంతరం వాటి పేగులపై నుంచి పశువులను దాటిస్తారు. అనంతరం పిల్లాపాపలతో అటవీ ప్రాంతంలో వనభోజనాలు చేసి మహిళలు , పురుషులు నృత్యాలు చేస్తారు.

**దేవతామూర్తుల ప్రతిష్ట..!**

గిరిజన లంబాడీలు జరుపుకునే పండుగను తండాకు తూర్పున అటవీప్రాంతం పొలిమేరల్లో జరుపుకుంటారు. ఏడుగురు దేవతా మూర్తుల ప్రతిమలు ప్రతిష్టిస్తారు. ఏడుగురు దేవతామూర్తులు చిన్నదైన మధ్యలో ప్రతిష్టించి ఇరువైపులా ముగ్గురు చొప్పున అక్కల ప్రతిష్టలను ప్రతిష్టిస్తారు. బంజారాల ప్రకృతి ఆరాధ్య దైవాలైన మేరమాయాడి, తుల్జాభవాని, మంత్రాళ్, కెంకాళీయాడీ, హింగ్లా, ద్వాళాంగర్, సీత్లాభవానీలను ప్రతిష్టిస్తారు. ఏడుగురు దేవతామూర్తులు హిందూ దేవతలైన సప్తమాత్రులకు బ్రాహ్మణి, మహేశ్వరి, కామేశ్వరి, వైష్ణవి, వవాహి, వారసింహా, ఇంద్రిలాలను పోలి ఉండడం విశేషం.


**నేడు తండాల్లో సీత్లా వేడుకలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు తండాల్లో మంగళవారం గిరిజన లంబాడీలు సీత్లా వేడుకలు జరుపుకోనున్నారు. ఇందు కోసం గ్రామ శివారు అటవీ ప్రాంతాల్లో దేవతామూర్తుల ప్రతిమలను ప్రతిష్టిస్తారు. పలు ప్రాంతాల్లో ఉన్న తమ పశువులను ఒక దగ్గరికి చేర్చుకుంటున్నారు. ఈ వేడుకలకు బంధువులకు పిలిచి విందు ఏర్పాటు చేస్తారు.



**పశువులను దేవతల పూజిస్తాం..!**

**జాటోత్ అమ్మనాయక్**
**గిరిజనుడు పెగడపల్లి,**
**మహాముత్తారం మండలం**
**(జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**



ఆవులను మేము దేవతలుగా పూజిస్తాం. ప్రతి ఏటా శీత్లాభవాని దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తాం. చిన్న పెద్ద పిల్లా, జెల్లా, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని వేడుకుంటూ ప్రత్యేక పూజలు చేస్తాం. ఆవులను దేవతలుగా భావిస్తాం. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. పండుగల నిర్వహణ ప్రత్యేకంగా ఉంటుంది.

**ఆవులే మాకు ఆధారం..!**

**జాటోత్ దేవునాయక్ పెగడపల్లి, మహాముత్తారం మండలం (జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**



ఆవుల పెంపకం మా తాత ముత్తాతల నుంచి వస్తున్న సంప్రదాయం. సంప్రదాయంగా వస్తున్న పెంపకం కాబట్టి వదలలేక పోతున్నం. అందుకే అవి ఆరోగ్యంగా ఉండాలనీ సీత్లా పండుగ జరుపుకుంటాం. తరతరాలుగా వస్తున్న గిరిజన లంబాడీల సంస్కృతి సంప్రదాయాలకు కట్టబడి ఉంటున్నాం. ఆచార వ్యవహారాలు ప్రత్యేకంగా ఉంటాయి.



అవని

## జీడిపప్పును రోజూ అసలు ఎంత మోతాదులో తినాలి..?



జీడిపప్పును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. దీన్ని అనేక మసాలా వంటల్లోనే కాక తియ్యని వంటకాల్లోనూ వేస్తుంటారు. జీడిపప్పు వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే జీడిపప్పును తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ పప్పును తింటే బరువు పెరుగుతామని భయపడుతుంటారు. జీడిపప్పును వాస్తవానికి ఎక్కువగా తినాల్సిన పనిలేదు. దీన్ని రోజూ గుప్పెడు మోతాదులో లేదా 30 గ్రాముల మేర తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి. గుప్పెడు జీడిపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 నుంచి 13 గ్రాముల మేర ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే 9 గ్రాముల పిండి పదార్థాలు కూడా అందుతాయి. జీడిపప్పులో విటమిన్లు కె, బి6, బి1, బి3, బి9 వంటి అనేక రకాల విటమిన్లు లభిస్తాయి. ఈ పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

జీడిపప్పులో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా కాపర్, మెగ్నిషియం, జింక్, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రాకుండా రక్షిస్తాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..** జీడిపప్పులో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు చెందిన కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీడిపప్పులో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ పప్పు క్యాలరీలను అధికంగా ఇస్తుంది కానీ ఇది తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. అందువల్ల జీడిపప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే మెగ్నిషియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా వాడుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి కూడా జీడిపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**మెదడు ఆరోగ్యానికి..**

జీడిపప్పులో కాపర్, ఐరన్, జింక్ అధికంగా ఉండడం వల్ల ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చిన్నారులకు రోజూ ఈ పప్పును తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. ప్రతిభావంతులుగా మారుతారు. చదువుల్లో రాణిస్తారు. జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఫినోలిక్ లిపిడ్స్, టోకోఫెరాల్స్, ఫైటో స్టెరాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా జీడిపప్పును రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ బ్లాక్ కాఫీని సేవించడం వల్ల ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

భారతీయులు చాలా మంది టీ ప్రియులు. నిత్యం ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి వరకు టీ ని పదే పదే తాగుతారు. అయితే వాస్తవానికి టీ కన్నా బ్లాక్ కాఫీ మనకు ఎంతగానో మేలు చేస్తుంది. చక్కెర, పాలు కలపకుండా తయారు చేసే దాన్నే బ్లాక్ కాఫీ అంటారు. విదేశీయులు బ్లాక్ కాఫీని ఎక్కువగా సేవిస్తుంటారు. సెలబ్రిటీలు కూడా చాలా మంది సాధారణ టీ, కాఫీలకు బదులుగా బ్లాక్ కాఫీని సేవిస్తారు. అయితే సాధారణ టీ, కాఫీ కన్నా బ్లాక్ కాఫీ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రోజువారి ఆహారంలో బ్లాక్ కాఫీని భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బ్లాక్ కాఫీని తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వారు చెబుతున్నారు.

**నాడీ మండల వ్యవస్థకు..**

ఒక కప్పు బ్లాక్ కాఫీని సేవిస్తే కేవలం 2 నుంచి 5 క్యాలరీల శక్తి మాత్రమే మనకు లభిస్తుంది. ఇందులో కొవ్వులు అసలు ఉండవ. పిండి పదార్థాలు లభించవు. ప్రోటీన్లు 0.3 గ్రాముల మేర లభిస్తాయి. బ్లాక్ కాఫీని సేవిస్తే విటమిన్లు బి2, బి3, బి1, బి9లతోపాటు పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, సోడియం, అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. బ్లాక్ కాఫీలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. 1000కి పైగా బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. బ్లాక్ కాఫీలో ఉండే కెఫీన్ నాడీ మండల వ్యవస్థను ఉత్తేజం చేస్తుంది. దీంతో న్యూరో ట్రాన్స్‌మిటర్లు యాక్టివ్ అవుతాయి. ఇవి అప్రమత్తతను పెంచుతాయి. రోజంతా చురుగ్గా, ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది.



**షుగర్ సమస్యకు చెక్..**

బ్లాక్ కాఫీని సేవిస్తే రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. మెదడు యాక్టివ్ గా పనిచేస్తుంది. బద్దకం పోతుంది. బ్లాక్ కాఫీని రోజూ సేవిస్తే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో తేలింది. అంతేకాదు, షుగర్ ఉన్నవారు చక్కెర కలపకుండా బ్లాక్ కాఫీని సేవిస్తుంటే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ తగ్గుతుంది.

## ఈ బైక్ ఫుల్ ట్యాంక్‌తో 780 కి.మీ మైలేజీ

**ఫీచర్స్, ధర ఎంతో తెలుసా..?**



గత సంవత్సరం చివరిలో కొత్త మోడల్ హోండా యునికార్న్‌ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర బైక్‌లకు గట్టి పోటీనిచ్చేలా ఈ మోటార్‌సైకిల్‌లో అనేక కొత్త ఫీచర్లను చేర్చింది కంపెనీ. హోండా యునికార్న్ గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో ఉంది. అయితే ఈ 20 సంవత్సరాలలో ఆటోమేకర్లు మోటార్ సైకిల్ డిజైన్‌లో ఎటువంటి మార్పులు చేయలేదు. హోండా యునికార్న్ ధర ఎంత? ఈ బైక్‌లో మీరు పొందే అప్‌డేట్ ఫీచర్ల గురించి తెలుసుకుందాం.

**ఈ లక్షణాలు హోండా యునికార్న్‌లో..**

హోండా యునికార్న్‌లో పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. దీనితో పాటు %బాజుణ% హెడ్‌ల్యాంప్‌లు, సర్వీస్ రిమైండర్, 15 వాట్ల ఛార్జింగ్ పోర్ట్ కూడా ఈ మోటార్‌సైకిల్‌లో అందించింది. ఈ బైక్‌లో గేర్ పొజిషన్ ఇండికేటర్, ఎకో ఇండికేటర్ కూడా ఉన్నాయి. మోటార్‌సైకిల్‌లోని ఈ కొత్త ఫీచర్లతో ఈ బైక్ అమ్మకాల ద్వారా హోండా తన మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటోంది.

**హోండా యునికార్న్ శక్తి ఏమిటి?**

ఈ హోండా బైక్‌లో 163 సిసి సింగిల్ సిలిండర్, ఫ్యూయల్ ఇంజెక్టెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఈ బైక్‌లోని ఈ ఇంజిన్ 13 బిహెచ్‌పి పవర్‌ని ఇస్తుంది. అలాగే 14.6 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఇంజిన్‌లో 5-స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. దీనితో పాటు, 2 (ఆన్-బోర్డ్ డయాగ్నస్టిక్స్ 2) కూడా ఇన్‌స్టాల్ చేసింది. దీని కారణంగా ఈ బైక్ పరిమితి కంటే ఎక్కువ కాలుష్యం చేయదు. హోండా యునికార్న్ క్లెయిమ్ చేసిన మైలేజ్ లీటరుకు 60 కిలోమీటర్లు. దీని ఇంధన సామర్థ్యం 13 లీటర్లు. దీనిని పూర్తిగా ఛార్జ్ చేస్తే 780 కిలోమీటర్ల వరకు నడపవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

**హోండా యునికార్న్ కొత్త మోడల్ ధర ఎంత?**

ముంబైలో హోండా యునికార్న్ కొత్త మోడల్ ఆన్-రోడ్ ధర రూ. 1.34 లక్షల నుండి ప్రారంభమై రూ. 1.45 లక్షల వరకు ఉంటుంది. ఈ కొత్త హోండా బైక్ మార్కెట్లో మూడు రంగు ఎంపికలతో లభిస్తుంది. ఇది మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, రేడియంట్ రెడ్ మెటాలిక్ కలర్లలో లభిస్తుంది.

## డెబిట్ కార్డు లేకుండానే ఈజీగా క్యాష్ విత్ డ్రా.. ఎలాగో తెలుసా..

ప్రస్తుతం యూపీఐ ద్వారా లావాదేవీలు జరుపుతున్నప్పటికీ.. అప్పుడప్పుడు నగదు అవసరమవుతుంటుంది. ఏటీఎం ల నుండి నగదు విత్ డ్రా చేయాలంటే డెబిట్ కార్డు తప్పనిసరి. డెబిట్ కార్డు ఇంట్లో మరిచిపోయినా.. కార్డు లేకపోయినా..? డోంట్ వర్రీ.. ఏటీఎం డెబిట్ కార్డు లేకపోయినా చాలా సులువుగా ఏటీఎం నుంచి డబ్బులు తీసుకున్న సౌకర్యాన్ని ఆర్బీఐ కల్పిస్తోంది. అందుబాటులో డెబిట్ కార్డు లేకపోయినా నగదును విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని ఆర్బీఐ కల్పిస్తోంది. గతంలో నగదు కోసం బ్యాంకులకు వెళ్లి ఖాతా నుంచి విత్ డ్రా చేసుకునే వాళ్ళు.. ఆధునిక టెక్నాలజీ సహాయంతో నగదు విత్ డ్రా కోసం బ్యాంకర్లు ఏటీఎంలను ఏర్పాటు చేశాయి. పదేళ్ల క్రితం వరకు నగదు విత్ డ్రా చేసుకోవాలంటే డెబిట్ కార్డుతో ఏటీఎం దగ్గరి వెళ్లాల్సి వచ్చేది. ఇటీవల మొబైల్ యాప్ ఆధారిత పేమెంట్స్ (యూపీఐ) డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో చాలామంది లావాదేవీలను ఆన్ లైన్ చెల్లింపులే చేస్తున్నారు. అయినా.. ఒక్కోసారి నగదు అవసరం రావచ్చు. ఆ సమయంలో ఏటీఎంకు వెళ్లి డెబిట్ క్యాష్ విత్ డ్రా చేసుకోవాలంటే డెబిట్ కార్డు తప్పనిసరి. అయితే డెబిట్ కార్డు అందుబాటులో లేకపోతే మాత్రం క్యాష్ విత్ డ్రా చేసుకోవడం కష్టంగా ఉండేది. కానీ ఆర్బీఐ వినియోగదారులకు కొత్త అవకాశాన్ని కల్పించింది. డెబిట్ కార్డు లేకుండానే ఏటీఎం వద్దకెళ్లి మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది.

**యూపీఐ ఫీచర్ ద్వారా క్యాష్ విత్ డ్రాకు అవకాశం..**




ఏటీఎంల వద్ద డెబిట్ కార్డు రహిత లావాదేవీలను నిర్వహించుకునేందుకు ఆర్బీఐ వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం ఏటీఎం నుంచి క్యాష్ విత్‌డ్రా చేసేందుకు యూపీఐ ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు. పూర్తి చేయొచ్చు. మొబైల్ యాప్స్.. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యాప్‌ల సాయంతో డెబిట్ కార్డు లేకున్నా మనీ విత్ డ్రా చేసుకోవచ్చు. యూపీఐ క్యూఆర్ కోడ్ స్కాన్ ఆధారంగా డెబిట్ కార్డు లేకుండా నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఏటీఎంల వద్ద డెబిట్ కార్డు రహిత లావాదేవీల కోసం.. తొలుత ఏటీఎం స్క్రీన్‌పై యూపీఐ కార్డ్‌లెస్ క్యాష్ ఆప్షన్‌న్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత విత్‌డ్రా చేయాలనుకుంటున్న నగదు మొత్తాన్ని ఎంపిక చేసుకోవాలి. విత్ డ్రా సెక్షన్‌లో క్యూఆర్ కోడ్ ఆప్షన్ మీద క్లిక్ చేస్తే తాత్కాలిక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. ఫోన్‌లోని బ్యాంకు యూపీఐ ఆధారిత యాప్‌తో దాన్ని స్కాన్ చేయాలి. యూపీఐ పిన్‌ను యాప్‌లో ఎంటర్ చేయాలి. ఆతరువాత ఏటీఎం నుంచి డబ్బులు బయటకు వస్తాయి. నగదు విత్‌డ్రా అయినట్లు సెల్‌ఫోన్‌కు మెసేజ్ కూడా వస్తుంది. యూపీఐ కార్డ్‌లెస్ విత్‌డ్రా లావాదేవీలపై రోజుకు కొన్నింటిపై కొన్ని బ్యాంకులు పరిమితులు విధించాయి. యూపీఐ కార్డ్‌లెస్ విత్‌డ్రా లావాదేవీల ఏటీఎంను భువనగిరి పట్టణంలో తొలిసారిగా ఏర్పాటు చేశారు. హితాచీ మనీస్పాట్ ఏటీఎం పేరుతో జగదేవ్‌పూర్ రోడ్డులో ఆవిష్కరించారు. క్రమంగా వీటిని రద్దీ ఏరియాలు, టూరిస్ట్ ప్రాంతాలకు విస్తరించనున్నట్లు కంపెనీ నిర్వాహకులు తెలిపారు.




**ఆల్‌టైమ్ రికార్డు ధరకు**

## చేరుకున్న వెండి..!



భారతదేశంలో వెండి ధరలు అఖండంగా పెరిగి గ్రాముకు రూ.115, కిలోకు రూ.1.15 లక్షలకు చేరుకున్నాయి. పారిశ్రామిక డిమాండ్ పెరుగుదల, సరఫరాలో కొరత ఈ పెరుగుదలకు కారణాలు. సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల నుండి వెండి కి బాగా డిమాండ్ పెరుగుతోంది. ఇండియాలో వెండి ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకుని గ్రాముకు రూ.115, కిలో గ్రాముకు రూ.1.15 లక్షలకు చేరుకున్నాయి. దేశీయ మార్కెట్లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదే. ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గత వారం మెరుగ్గా ఉంది..**

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ విశ్లేషకుడు మానవ్ మోదీ గత వారంలో వెండి చాలా వస్తువుల కంటే మెరుగ్గా రాణించిందని పేర్కొన్నారు. "గత వారం వెండి చాలా వస్తువుల కంటే మెరుగ్గా ఉంది, దేశీయంగా ఆల్ టైమ్ హైని నమోదు చేసింది. 40 డాలర్ల దగ్గర ఉంది" అని ఆయన అన్నారు. పారిశ్రా మిక డిమాండ్, సరఫరా పరిమితుల మధ్య వెండి బలమైన మార్కెట్ పనితీరును ఈ పెరుగుల సూచిస్తుందని పేర్కొన్నారు.

**డిమాండ్-సరఫరా డైనమిక్స్ వల్లే ధర పెరుగుల..**

వెండి డిమాండ్‌లో దాదాపు 60 శాతం సోలార్ ప్యానెల్‌లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పారిశ్రామిక రంగాల నుండి వస్తుంది. అయితే పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేదు. బొనాంజాలో సీనియర్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ నిర్పేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. "వెండి మైనింగ్‌లో తక్కువ పెట్టుబడి, తరచుగా ఇతర లోహాల ఉప ఉత్పత్తి, వరుసగా ఐదవ సంవత్సరం సరఫరా లోటుకు కారణమైంది" అని అన్నారు. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, స్థిరమైన సరఫరా స్థాయిల మధ్య పెరుగుతున్న అంతరాన్ని ఈ ధరల పెరుగుదల సూచిస్తోంది.

**పెట్టుబడిదారుల ఆసక్తి..** విలువైన లోహం, పారిశ్రామిక వస్తువుగా వెండి ద్వంద్వ పాత్ర పోషించడం వల్ల దానిపై పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతోందని ట్రేడ్‌జిని త్రివేశ్ అభిప్రాయపడ్డారు. మే నెలలో రూ.854 కోట్ల విలువైన పెట్టుబడులు పెరుగుతుండడంతో బంగారు కంటే దాదాపు మూడు రెట్లు వెండి కొత్త దృష్టిని ఆకర్షిస్తోందని ఆయన అన్నారు. ఈ ధోరణి పెట్టుబడిదారులు పారిశ్రామిక, సురక్షితమైన ఆకర్షణ కలిగిన వెండి వంటి లోహాల వైపు ఎక్కువగా చూస్తున్నారని సూచిస్తుంది.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్ ఏదో తెలుసా

**ఇండియాలో కేవలం 200 మంది వద్దే ఉంది..**

నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు సర్వసాధారణం అయినప్పటికీ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్ లేదా బ్లాక్ కార్డ్ వంటి ప్రత్యేక కార్డులు ఉన్నాయి. ఇది అతి ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ కార్డుకు ఆహ్వానం ద్వారా మాత్రమే అర్హత పొందవచ్చు. నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు రోజువారీ జీవితంలో ఒక భాగంగా మారాయి. ముఖ్యంగా చాలా మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను కలిగి ఉంటున్నారు. సినిమా టిక్కెట్లపై డిస్కౌంట్లు, రివార్డ్ పాయింట్లు, ఉచిత విమానాశ్రయ లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాలను పొందేందుకు వివిధ కార్డులను వాడుతున్నారు. ఈ ప్రోత్సాహకాలు వినియోగదారులకు పరోక్షంగా డబ్బు ఆదా చేయడంలో సహాయపడతాయి. అయితే, క్రెడిట్ కార్డులను జాగ్రత్తగా ఉపయోగించకుండా ఉండటం వల్ల ఆర్థిక నష్టానికి దారి తీయొచ్చు. అయితే క్రెడిట్ కార్డ్ చాలా రకాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్ గురించి తెలుసుకుంటే.. దాన్ని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్ అని పిలుస్తారు. దీనిని అమెక్స్ బ్లాక్ కార్డ్ అని కూడా అంటారు. నివేదికల ప్రకారం.. ఈ కార్డు ఖరీదైనది మాత్రమే కాదు, చాలా ప్రత్యేకమైనది కూడా. ఇది అందరికీ అందుబాటులో ఉండదు. సాధారణ కార్డుల మాదిరిగా దరఖాస్తు చేసుకోలేం. ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష మంది మాత్రమే ఈ కార్డును కలిగి ఉన్నారు. భారతదేశంలో దాదాపు 200 మంది మాత్రమే దీనిని కలిగి ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. దీనిని 2013లో భారత మార్కెట్లో ప్రవేశపెట్టారు. అమెక్స్ బ్లాక్ కార్డ్ ఆహ్వానం ద్వారా మాత్రమే ఇస్తారు. అది కూడా చాలా ఎక్కువ ఆదాయం, ఖర్చు చేసే అలవాట్లు ఉన్న వ్యక్తులకు ఇస్తారు. నివేదికల ప్రకారం.. ఈ కార్డు పొందేందుకు అర్హత సాధించడానికి 10 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసే సామర్థ్యం ఉండాలి. ఈ కార్డు కేవలం అతి ధనవంతుల కోసం మాత్రమే అని స్పష్టంగా తెలుస్తోంది.




అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్ సాధారణ కార్డులు అందించని విలాసవంతమైన అనుభవాలను అందిస్తుంది. కార్డుదారులు చక్కటి భోజనాన్ని, ప్రపంచ స్థాయి హోటళ్లలో బసను, ప్రైవేట్ జెట్ సేవలను కూడా ఆనందిస్తారు. ఈ కార్డు 140 దేశాలలో 1,400 కంటే ఎక్కువ విమానాశ్రయాలలో వేగవంతమైన సేవలతో కూడా వస్తుంది. ఈ కార్డ్ లగ్జరీ, సంపద, హోదాకు చిహ్నం. సాధారణ క్రెడిట్ కార్డులు డబ్బు ఆదా, సౌలభ్యం కోసం ఉపయోగించబడుతున్నప్పటికీ, అమెక్స్ బ్లాక్ కార్డ్ ప్రత్యేకమైన యాక్సెస్, ప్రీమియం జీవనశైలి గురించి

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం):** కుత్బుల్లాపూర్131 డివిజన్ బాపు నగర్ వాసులు పరిపటి అజిత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. విషయం తెలుసుకున్న కులను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ల ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపు నగర్ వాసులు పరిపటి అజిత కు రూ 60,000/- ల సి.ఎం.ఆర్.ఎఫ్ - మంజూరి పత్రాన్ని (చెక్కు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు మంజూరైన బస్తీలలో పర్యటించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2, దేవేందర్ నగర్, బతుకమ్మ బండ కాలనీవాసులు సిసి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారు. సీసీ రోడ్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి కావలసిన నిధులను మంజూరు చేయించారు. అందులో భాగంగా రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 రోడ్ నెంబర్ 6,7,8,9 లో 84 లక్షలతో, దేవేందర్ నగర్ లో ఎంఆర్వో ఆఫీస్ నుండి దేవేందర్ నగర్ చౌరస్తా వరకు 34 లక్షలతో, బతుకమ్మ బండ పలు బస్తిలలో 32 లక్షలతో నూతన సిసి రోడ్లను మంజూరు చేయించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సిసి రోడ్లు మంజూరైన కాలనీలలో ఆయన పర్యటించి ఆయా బస్తీలను పర్యవేక్షించారు.అనంతరం కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కారించి,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,సాయి ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పుల్లమ్మ, జహంగీర్, మహేష్, ధర్మారావు, రమేష్, శ్రీనివాస్ రావు, మల్లేశ్, లోకనాథం, సురేష్, మహేష్, జగన్నాథం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న, శివప్పా, ఎల్లారెడ్డి, గొలుసుల రమేష్, సంగయ్య, నరేందర్ రెడ్డి, యాదగిరి, ఏజాజ్, భాస్కర్, బురాన్, హనీఫా ఫాతిమా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం):** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. గాజులరామారంలో నెలకొన్న పలు సమస్యలపై కార్పొరేటర్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల వెంగళరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రూ.20 కోట్లతో ఆడిటోరియం

**త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**ఆడిటోరియానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు పేరు**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**జిన్నారం, జులై 14 (నినాదం):** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో పటాన్ చెరు పట్టణంలో చేపడుతున్న ఆడిటోరియం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆధునిక వసతులతో అందరికీ ఉపయోగపడేలా 4000 మంది సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు తెలంగాణ గొప్పతనాన్ని విశ్వవ్యాపితం చేసిన దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరుని ఆడిటోరియానికి పెడుతున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు పీవీ నరసింహారావు గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు, సమీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా 6000 స్క్వేర్ ఫీట్స్ సామర్థ్యంతో రెండు అంతస్తుల్లో 2 వేల మంది చొప్పున 4 వేల మంది సీటింగ్ సామర్థ్యంతో ఆధునిక సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని అందంగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణానికి గతంలో ఎం ఎస్ ఎన్ ఫార్మా పరిశ్రమ 8 కోట్ల రూపాయలు, అరబిందో సంస్థ రెండు కోట్ల రూపాయల CSR నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి నుండి నాలుగు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వివిధ పరిశ్రమల సహకారంతో మిగిలిన 6 కోట్ల రూపాయల నిధులు ఆడిటోరియం అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ నరేందర్ ఏఈ శివ కుమార్ పాల్గొన్నారు.

## ఐకమత్యంతో అభివృద్ధి సాధ్యం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఐకమత్యంతో అభివృద్ధి సాధ్యం ఐక్య మత్యంతో ఉంటే అభివృద్ధి సాధ్యపడుతుందని, సమస్యలు పరిష్కారం అవుతాయని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘంకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా గాంధీ నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సత్కరించి అభినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని, తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ లు సాయిలు నాయి, సురేష్ నాయి, ఉపాధ్యక్షులు పరుశురాం నాయి, జనరల్ సెక్రెటరీ రవీందర్ నాయి, ట్రెజరర్ శేఖర్, కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, జులై 14 (నినాదం):** అభివృద్ధి పనులలో నాణ్యత పాటించి పనులు చేపట్టాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం జేజే నగర్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, టిఆర్ఎస్ నాయకులు సాజిత్, ప్రశాంత్,పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**అల్వాల్, జులై 14 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు పాలాభిషేకం చేసిన సర్కిల్ కాంగ్రెస్ నాయకులు గత టిఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరము ల నుండి ఇవ్వనటువంటి రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ తెలిపారు. జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం దుకాణం నెంబర్ 3302145 వద్ద కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి, మల్లికార్జున్, కృష్ణ గౌడ్, నాగేశ్వరరావు, లడ్డు, సర్వేశ్ యాదవ్, వెంకటేష్ గౌడ్, కవిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 96 ఫిర్యాదులు

**స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి**

**సంబందిత శాఖల అధికారులను ఆదేశించిన కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జులై14,(నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (96) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని వారు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి

**మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని వినతి**



**కాప్రా, జులై 14 (నినాదం):** చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, తదితర కాలనీలో నెలకొన్న భూగర్భ మురుగునీటి కాలువ సమస్యను పరిష్కరించాలని కోరుతూ... ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయా కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిశారు. సోమవారం జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ను కలిసిన ఎమ్మెల్యే బండారి అనేక ఏళ్లుగా రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణానగర్, ఎం ఆర్ ఆర్ కాలనీలు మురుగు కాలువ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. దిగువ ప్రాంతాలుగా ఉన్న ఈ కాలనీలకు ప్రధాన రోడ్డు లో ఉన్న మరో కాలువలకు అనుసంధానం చేసే పరిస్థితి లేదని తెలిపారు. మురుకలువల లెవెల్స్ సరిపోక ఇళ్ల ముందే మురుగు పారుతోందని తెలిపారు. గత 15 ఏళ్లుగా ఆయా కాలనీల ప్రజలు మురుగు సమస్యతో బాధపడుతున్నారని, ఈ సమస్య తీర్చేందుకు జైల్ల శాఖ అధికారులతో మాట్లాడి వారి స్థలంలో నుంచి కాలువను తీసేందుకు అనుమతులను కూడా తీసుకువచ్చానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు భూగర్భ మురుగునీటి కాలువ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మురుగు సమస్యను తీర్చాలని జోనల్ కమిషనర్ కు వివరించారు. దీనికి జోనల్ కమిషనర్ స్పందించి వెంటనే మురుగు కాలువ ఏర్పాటుకు అధికారులతో ప్రతిపాదన సిద్ధం చేయించి తన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కాలనీ అధ్యక్షుడు భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, వెలుమ రెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగ తేదీలు ఖరారు

**జులై 27న పండుగ నిర్వహణ**

**మహంకాళి నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**



**జవహర్‌నగర్, జులై 14 (నినాదం):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో జరిగే బోనాల పండుగకు తేదీలు ఖరారు అయ్యాయి. జవహర్‌నగర్‌లో ప్రతి ఏటా ఘనంగా జరిగే బోనాల ఉత్సవాలు ఈ ఏడాది ఆలస్యంగా ప్రారంభం కానున్నాయి. నూతనంగా ఏర్పడిన ఉజ్జయిని మహంకాళి - నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు, జులై 27వ తేదీన జవహర్ నగర్‌లో బోనాల పండుగ నిర్వహించాలని మహంకాళి నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ తీర్మానం చేసింది. పండుగను మరింత అద్భుతంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ మార్పు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.బోనాల తేదీ మార్పునకు కారణాలు బోనాల తేదీని మార్చడానికి కమిటీ సభ్యులు పలు కీలక కారణాలను వెల్లడించారు. ముఖ్యంగా, పూజారులు, పోతరాజులు, వాయిద్యకారులు వంటి కులవృత్తుల వారికి సరైన సమయానికి లభించకపోవడం. ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. గతంలో ఏర్పాట్లలో తలెత్తిన కొన్ని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఈసారి అటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా తేదీని మార్చినట్లు తెలిపారు. కులవృత్తుల వారికి తగినంత సమయం లభించడం ద్వారా పండుగకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగుతాయని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ ముఖ్యమైన నిర్ణయాన్ని ఉజ్జయిని మహంకాళి - నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ పెద్దలు సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్నారు. కమిటీ పెద్దలు కుతాడి రవీందర్, పానుగంటి బాబు, కేకే చారి, బూడిద వెంకటేష్, వెంకటేష్, 16 కాలనీల అధ్యక్షులు ఈ నిర్ణయానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా కుతాడి రవీందర్ మాట్లాడుతూ, "ప్రజలందరి సహకారంతో ఈసారి బోనాలను మరింత అద్భుతంగా, వైభవంగా జరుపుకుంటాం" అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉజ్జయిని మహాకాళి నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు రవీందర్, పానుగంటి బాబు, కే కే. చారి, సికందర్, శేఖర్, మల్లారెడ్డి, కుమార్, ఆర్.సి. శ్రీకాంత్, జి. వెంకన్న, భాస్కర్ గౌడ్, ఈ. రాజు, సూర్ణ ఆంజనేయులు, రాగుల యాదగిరి, ఈ. వెంకటేష్, ఎల్లమ్మ, బి. మల్లేష్, కె. భాస్కర్, కె. రవీందర్ చారి, కిరణ్ చారి, నరేష్ చారి, నరేందర్, విజయలక్ష్మి, దివాకర్, సత్యనారాయణ, ఆంజనేయులు, బూడిద వెంకటేష్, ఎం. రవి, బద్రి, చికెన్ జనార్దన్ రెడ్డి, నక్క శ్రీనివాస్, నల్ల శ్రీపతి, రమేష్, ఉప్పలయ్య. తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.భక్తాబాయి కాలనీ, ముత్తుస్వామి కాలనీ, కేపీఎన్ కాలనీ, లక్ష్మీ నరసింహ కాలనీ, రేణుకా నగర్, బీరప్ప గడ్డ, ఆదర్శ్ నగర్ కాలనీ దశ 2, ఆదర్శ్ నగర్ కాలనీ దశ 1, సుస్మితా నగర్ కాలనీ, అయ్యప్పన్ కాలనీ, వికలాంగుల కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, శివ నగర్, జయశంకర్ కాలనీ, నెహ్రూ నగర్, కొత్త వెంకటేశ్వర కాలనీ వాసులే కాకుండా జవహర్ నగర్ ప్రజలందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాలు మరింత సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. జవహర్ నగర్ ప్రజలందరూ ఈ వేడుకలలో పాల్గొని, మహంకాళి అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## పెన్షనర్స్ ఆవేదన సభను విజయవంతం చేయాలి



**అల్వాల్ జులై 14 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ నేరెడ్మేట్ ముదుగుళ్ళు ఎస్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగే పెన్షన్ దారుల ఆవేదన సభ విజయవంతం చేయాలనీ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీత కార్మికులు వికలాంగులు పెన్షన్స్ దరఖాస్తు చేసుకొని ఐదు సంవత్సరాల నుండి ఎదురు చూపులు చూస్తున్న ఇప్పటి వరకు మంజూరు చేయలేదు గత ప్రభుత్వంలో ప్రస్తుత ప్రభుత్వంలో అదేవిధంగా వికలాంగుల పెన్షన్స్ రూ. 4000 నుండి రూ. 6900.వృద్ధులు ఉతంతువులు ఇంటరీ మహిళల పెన్షన్స్ రూ. 2000 నుండి రూ. 4000 వరకు ఎన్నికల కాంగ్రెస్ ప్రభుత్వం ముందు పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పెన్షన్స్ గురించి మాట్లాడకపోవడం పోవడం సోచనీయమని వినయ్ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెన్షన్స్ పై ప్రకటన చేయాలనీకోరారు. ఈ యొక్క జిల్లా సదస్సు కు గౌ శ్రీ మంద క్రిష్ణ మాదిగ విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎం ఆర్ పు ఎస్ ఎం ఎస్ పి జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిపరపు. లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కేశపాగ. రాంచందర్ మాదిగ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పంగ. ప్రనెయ్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి. శివకుమార్ మాదిగ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వి ఎచ్ పి ఎస్ ఇంచార్జి మొరిగారి. నర్సింహ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు మనోహర్ మాదిగ జిల్లా ఉంచార్జిలు ఎచ్ పి ఎస్ నాయకులు అరుణ్ మాదిగ అంజి రజిత సలోమి ఎస్ అంజయ్య రాసామాల.యాదగిరి మోజెస్ కె. బి. జయహరి వై. రాము కేశవ్ చంద్రశేఖర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గానగర్‌లో కార్పొరేటర్ పర్యటన



**నాచారం, జులై 14 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పర్యటించారు. ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గానగర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఈ స్రవంతిని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు, ఇతర సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు బిక్షపతి, రామారావు దుర్గా నగర్ వాసులు. పొన్నాల మహేందర్, పొన్నాల రాజు తదితరులు ఉన్నారు.

## వావిలాలలో వైద్య శిబిరం ప్రారంభం



**జిన్నారం, జులై 14 (నినాదం):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ వావిలాల గ్రామంలో మెడిసిటీ హాస్పటల్ యాజమాన్య సౌజన్యంతో హెల్త్ క్యాంప్ ను గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరత్నమయ్య, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ కలిసి గడ్డపోతారు మున్సిపాలిటీ వావిలాల గ్రామంలో ప్రారంభించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.... ముఖ్యంగా మెడిసిటీ యాజమాన్యానికి గడ్డపోతారు మున్సిపాలిటీలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆరోగ్యపరమైన సూచనలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సహాయపడుతుందని అన్నారు గ్రామంలో వృద్ధులు మహిళలు యువకులు ప్రతి ఒక్కరూ ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యపరమైన అనారోగ్యపరమైన ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడిసిటీ హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా ఈ రోజుల్లో చాలామందికి అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని హాస్పటల్ కు వెళ్లలేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని అలాంటి సమయంలో మెడిసిటీ యాజమాన్యం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు ఇలాగే ఉమ్మడి జిన్నారం మండలం లోని మున్సిపాలిటీలు అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలను ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ హెల్త్ క్యాంప్ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సెంటర్‌ను తనిఖీ చేసిన
# డిప్యూటీ డిఎంహెచ్‌వో డా.చందు

**జమ్మికుంట, జూలై 14 ( నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ఫిజియోథెరపీ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తన బృందంతో కలిసి తనిఖీ చేయడం జరిగింది, జమ్మికుంట పట్టణంలో ఒక ఫిజియోథెరపీ సెంటర్ వారు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అప్లై చేసుకోవడం జరిగింది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో భాగంగా డి ఆర్ ఏ ఆక్ట్ ప్రకారం ఫిజియోథెరపీ సెంటర్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు,హుజురాబాద్ డివిజన్లోని ప్రైవేట్



హాస్పిటల్ లు రిజిస్ట్రేషన్ లేకుండా ఒకవేళ నడిపిస్తే డి ఆర్ ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్,జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్‌ను విమర్శించే స్థాయి దిలీప్‌కు లేదు

**కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదన్న ఆక్కసుతోనే విమర్శలు**
**కౌశిక్ రెడ్డి బిజెపి నాయకులతో టచ్ లో ఉన్నది వాస్తవం కాదా..?**
**కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్**



**జమ్మికుంట, జులై 14 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దిలీప్ ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదనే అక్కసుతోనే ప్రణవ్ బాబు పై విమర్శలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్ ఆరోపించారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ మొలుగు దిలీప్ ఒక బ్లాక్మెయిల్ నాయకుడు అని అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్ గా,చెల్లెలి కౌన్సిలర్ పదవిని అడ్డం పెట్టుకొని అక్రమ దందా లు చేసే దిలీప్ కు ప్రణవ్ బాబుని విమర్శించే నైతికస్థాయి లేదని,స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి, సెంటిమెంట్ తో గెలిస్తే,బ్లాక్మెయిల్ నాయకుడికి బ్లాక్మెయిల్ శిష్యులే ఉంటారని మరోసారి రుజువు చేశారని అన్నారు.ఇదే దిలీప్ పార్లమెంటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైతే ఇతని ప్రవర్తన వలన తిరస్కరించారని,జమ్మికుంట అంగడి టెండర్ రూపంలో 30 లక్షల 3వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేస్తే ఓ.ఎస్ నెంబర్ 59/2017 కింద దిలీప్ పై కేసు నమోదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు?ప్రణవ్ ఎవరిని చూసి రాజకీయం నేర్చుకోవాల్సిన అవసరం లేదని,రాజకీయం పుట్టిందే వారి ఇంట్లో అని అది మర్చిపోకూడదని అన్నారు.పాడి కౌశిక్ రెడ్డి అనుచరులు చిల్లర మాటలు,అసృత ఆరోపణలు,అనుచిత వ్యాఖ్యలు చేస్తే బట్టలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు,సీనియర్ నాయకులు సందమల్ల బాబు,బత్తిని రవీందర్ గౌడ్,బండ నవీన్,ముక్క రవితేజ, కె.ఆర్.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జులై 14 (నినాదం):** జిల్లాలో పలు ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు వంటి అభివృద్ధి పనులపై ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులు, ఎంపిడివోలు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతుల కల్పన, కిచెన్ షెడ్ టాయిలెట్, ప్రహరీ గోడ వంటివి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రతి పనినీ పర్యవేక్షించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ భవనాలు కమ్యూనిటీ హాళ్లలో మరమ్మతులు చేపడుతున్నామని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, జిల్లా సంక్షేమ అధికారి ఈ పనులను పర్యవేక్షిస్తూ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అర్హులైన లబ్ధిదారులు ఉంటే తదుపరి జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ అంబులెన్స్ లను ప్రభుత్వ ఆసుపత్రులకు అతి సమీపంలో నిలుపుతున్నారని, ఈ విధానాన్ని కట్టడి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 339 దరఖాస్తులు ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 339 అర్జీలు రాగా పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోట ఏర్పాటు చేయండి.

కరీంనగర్, జులై 14 నినాదం కొత్తపల్లి మండలంలోని మండల ప్రభుత్వ కార్యాలయాల ను ఒకటే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ, మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కొత్తపల్లి మండలంలో ప్రధానమైన తాహసిల్దార్, మండల పరిషత్ , మండలఅగ్రికల్చర్ ఆఫీసర్, మండల విద్యాధికారి, కార్యాలయాలు ఒక్క దగ్గర కాకుండా వేరు వేరు ప్రాంతాలలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ తెలిపారు. కొన్ని మండలంలోని వేరువేరు ప్రాంతాల్లో ఉంటే మరికొన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం పద్మ నగర్ లో, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం కారా?నా గడ్డలో, అలాగే మండల పరిషత్ కార్యాలయం సప్తగిరి కాలనీలో ఉండడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , కొందరు కార్యాలయాల చిరునామాల విషయంలో కన్ఫ్యూజ్ అవుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మండల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఏదో ఒకచోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంచాలని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ పట్టణానికి కుత వేటు దూరంలో ఉండే మండల గ్రామాల యొక్క సబ్ రిజిస్టర్ ఆఫీసు గంగాధరలో ఉండడం కూడా సమస్యగా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దగ్గర ఉన్న తమ మండల ప్రజలను , రిజిస్ట్రేషన్ కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉండే గంగాధరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని , దీన్ని కూడా మార్పు చేసి కరీంనగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోకి కొత్తపల్లి మండలంలోని గ్రామాలను కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్ ,కోమటిరెడ్డి అంజన్ కుమార్ ,వేముల అనిల్ కుమార్ ,బోనాల నరేష్ ,పార్గి అనిల్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం

**కాలం చెల్లిన మందుల సరఫరా పై విచారణ చేస్తాం**
**రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా ఉండాలి**
**జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి**



**జమ్మికుంట, జులై 13 (నినాదం) :** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని రోగులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన సహించేది లేదని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివారం మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కు చెందిన హరీష్ కావ్య దంపతులు గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా వారికి మల్టీ విటమిన్ టాబ్లెట్స్ గైనకాలజిస్ట్ సూచన మేరకు ఫార్మసిస్టు వారికి ఇవ్వగా అవి కాలం చెల్లిన టాబ్లెట్లుగా హరీష్ గుర్తించి ఆదివారం ఆసుపత్రి ప్రాంగణముకి వచ్చి సిబ్బందికి తెలిపారని ఇలాంటి టాబ్లెట్స్ ఇవ్వడం వల్ల రోగి ప్రాణాలకు అలాగే ఆమె కడుపులో ఉన్న పాప ప్రాణాలకు అపాయం జరిగితే ఎవరూ బాధ్యులని నిలదీసినట్లు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో నేను అందుబాటులో లేనని చొప్పదండిలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు దీనిపై సోమవారం ఆస్పత్రిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలోనే బాధితులను ఫార్మసిస్టులను పిలిపించి ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత ఈ టాబ్లెట్స్ జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రి లో లేవని ఈ బ్యాచ్ కి సంబంధించిన టాబ్లెట్స్ మా దగ్గర లేవని ఆయన తెలిపారు. అయినప్పటికీ బాధితులు ఆస్పత్రి సిబ్బంది ఇచ్చారని చెప్పగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే శాఖపరమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని రోగులను కాపాడాల్సిన బాధ్యత ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది కి కూడా ఉండాలని రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఇక్కడ జరిగిన విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపించి ఒకవేళ పొరపాటు జరిగితే ఖచ్చితంగా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

**నాకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదు..**
**బాధితుడు తాళ్లపల్లి గణేష్..**

మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే కాలం చెల్లిన మందులు ఇవ్వడంతో తన భార్య అస్వస్థతకు గురైందని దీనిపై ఆసుపత్రి సూపరెంట్ కు ఫిర్యాదు చేయగా విచారణ చేసి న్యాయం చేస్తానని తెలిపారని గణేష్ పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని ఈ రోజుల్లో ఎంతో మంది దంపతులు పిల్లలు లేక తల్లడిల్లి పోతున్నారని అలాంటిది గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వస్తే ఇలా కాలం చెల్లిన మందులు ఇవ్వడం వల్ల కుటుంబాలు నష్టపోతాయని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని గణేష్ పేర్కొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

**-సోలార్ సిసి కెమెరా అందించిన మద్దుల ప్రశాంత్ పటేల్**



**జమ్మికుంట, జులై 14 (నినాదం):** వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమవారం సోలార్ సిసి కెమెరాను అందజేశారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ.. నేరాలు ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారుతుందని అలాంటి సీసీ కెమెరాలను వీణవంక పోలీసులు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారి కోరిక మేరకు తన వంతుగా ఒక సీసీ కెమెరాను అందించడం జరిగిందని తెలిపారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేర పరిశోధన విభాగంలో ప్రముఖ పాత్ర వహించేవి సిసి కెమెరాలే అని సిసి కెమెరాలను గ్రామాలలో ఏర్పాటు చేసుకుంటే ప్రమాదాలు, దొంగతనాలు, కొట్లాటలు, యాక్సిడెంట్లు జరిగినప్పుడు నిందితులను అనగా గుర్తించవచ్చునని అంతేకాకుండా ప్రమాదాలను ఎప్పటికప్పుడు నివారించేందుకు, దొంగలను పట్టుకునేందుకు, నిఘా నేత్రాలు, ప్రజలకు రక్షణ కవచాలు గా పనిచేస్తూ కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని, అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సోలార్ సిసి కెమెరా అందజేసిన మద్దుల ప్రశాంత్ పటేల్ కు ఎస్సై ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్ పటేల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**
**రైల్వే స్టేషన్‌ను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి**



**జమ్మికుంట, జూలై 14 (నినాదం):** జమ్మికుంట రైల్వే స్టేషన్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంట రైల్వే స్టేషన్ అధికారులతో మాట్లాడి రైల్వే స్టేషన్ ఉన్న సమస్యలు, ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే అధికారులు చెప్పిన పలు విషయాలను, సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్తానని గంగాడి కృష్ణారెడ్డి చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రయాణికుల సరుకు రవాణా రాకపోకులకు ఎంతో కీలకమైందన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మరింత అభివృద్ధి చేయించాలనే లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఆదిశగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ రైల్వే స్టేషన్ లో భాగంగా ఆధునికరించడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. జమ్మికుంట ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కొత్తపల్లి వరకు పొడిగింపు, లిఫ్ట్ సౌకర్యం, హై లెవెల్ ప్లాట్ ఫామ్ నిర్మాణం ముఖ్యమైన పలు రైళ్లు జమ్మికుంట రైల్వేస్టేషన్లో హాల్టింగ్ అయ్యే విధంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చర్యలు తీసుకున్నారని వివరించారు.పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, ఎదులాపురం అశోక్, బచ్చు శివన్న, మోతె స్వామి, కొండ్లె నగేష్ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పైన వన్ టౌన్‌లో పిర్యాదు చేసిన మహిళలు



**కరీంనగర్, జులై 14 (నినాదం):** ఎమ్మెల్సీ కవితక్క మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పైన బిసి కుల సంఘాలు, జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్, మహిళ విభాగాల అధ్వర్యంలో ఈరోజు నగరం లోని ఒకటోవ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిసి కుల సంఘాల మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్రె పావని రవి మాట్లాడుతూ, ఒక మహిళ ప్రజా ప్రతినిధి ఎమ్మెల్సీ కవితక్క ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రభుత్వం వెంటనే అతని పైన చర్యలు తీసుకోవాలని యావత్ బడుగు బలహీన వర్గాల పక్షాన కోరుతున్నాం.గత కొంత కాలంగా శాసనమండలి సభ్యురాలు కవితక్క బిసిలకు ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పని చేస్తున్నారు. రాజ్యాంగ పరంగా బిసిలకు రావాల్సిన హక్కుల సాధనలో కృషి చేస్తున్నారు దానిద్వారా రాష్ట్ర ప్రభుత్వం కదలిక వచ్చి 42%. శాతం రిజర్వేషన్ మీద ఒక ఆర్డినెన్స్ తీసుకువాస్తం అని క్యాబినెట్ చర్చలు చేసి ఒక ప్రకటన చేయడం జరిగింది. దాని పురస్కరించుకోని ఏంఎల్సి. కవిత బిసి సంఘాల నాయకులతో కలిసి సంబురాలు చేసుకుని ప్రభుత్వ ప్రకటనను స్వాగతించారు. దీని పైన తీన్మార్ మల్లన్న మాట్లడుతూ, కవితకు బిసిలకు, సంఘాలకు, బిసి ఉద్యామానికి కవితక్క ఏం సంభందం ఆమె ఏమైనా బిసినా ఆమెకు ఏమైన కంచం పోత్తు ఉందా, మంచం పోత్తు ఉందా అని సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళ లోకాన్ని అవమానపరిచే విధంగా ఒక మహిళ ప్రజా ప్రతినిధి గౌరవానికి భంగం కలిగించే విధంగా కావాలని దురుద్వేషంతో మహిళల ఆత్మ అభిమానం దెబ్బతీసే విధంగా మీడియా ముందు ప్రజల ముందు మాట్లాడిన తీన్మార్ మల్లన్న పైన చట్టపరమైన చర్యలు తీసుకోవలని బిసి కుల సంఘాలుగా, తెలంగాణ జాగృతిగా యునైటెడ్ పూలే ఫ్రంట్ అధ్వర్యంలో పిర్యాదు ఇవ్వడం జరిగింది. పోలిసులు అతడి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో బిసి, ప్రజా సంఘాల నాయకులు గంటల రేణుక, గుబురే సుజాత, పాదం అజాంతా, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పూసాల రణధీర్, మడిపెల్లి వినీత్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారాలు అందించాలి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్**



**కరీంనగర్, జూలై 14 (నినాదం):** పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, లయన్స్ క్లబ్ జిల్లా కేబినెట్ మెంబర్ లయన్ చింతల కిషన్ పటేల్ అన్నారు. ఎస్.పీ.దయానంద్ మెమోరియల్ గ్రేస్ హోం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద వలస విద్యార్థులకు బుక్కులు, పలకలు,పెన్నులు అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, లయన్స్ క్లబ్ జిల్లా కేబినెట్ మెంబర్ లయన్ చింతల కిషన్ పటేల్ పాల్గొని, వలస విద్యార్థులకు పెన్నులు, బుక్కులు,పలకలు,అరటి పండ్లు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు సన్నీ ఎడ్వర్డ్,విక్టర్ పాల్, రేషం యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా రహమత్ హుస్సేన్,లయన్ చింతల కిషన్ పటేల్ మాట్లాడుతూ, పేదరికంలో ఉన్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించినట్లయితే ఎంతో మంది పేద విద్యార్థుల ప్రతిభ బయటకు తీసే అవకాశలుంటాయని అన్నారు.రాబోయే కాలంలో ఎస్. పీ.దయానంద్ మెమోరియల్ గ్రేస్ హోం చారిటబుల్ ట్రస్ట్ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు సన్నీ ఎడ్వర్డ్, సౌడమల్ల విక్టర్ పాల్, రేషం యాదగిరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్**



**జమ్మికుంట, జులై 13 (నినాదం) :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచా యతీ ఆవరణలో సోమవారం రోజున పంచాయతీ కార్మికులతో కలిసి శనివారం రోజున కారోబార్ కార్మికుడి పై జరిగిన దారికి నిరసనగా విలేకరుల సమావేశం నిర్వహించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు భద్రత లేకుండా, బరోస లేకుండా, ప్రజల్లో చులకన భావంతోటి చూస్తున్నారని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై నానా దుర్భాషలాడి దాడి చేసిన వ్యక్తులపై వెంటనే, పోలీస్ శాఖ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని, లేదంటే గ్రామపంచాయతీ విధులను నోటీసు ఇచ్చి బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తూరు మల్లయ్య, మండల నాయకులు రాచపల్లి మొగిలి, చందగల కుమార్, రాకేష్, దేవేందర్, మల్లేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి రూ 50 వేల చెక్కు అందించిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల, జులై 14 (నినాదం):** మండలంలోని తాటి పెల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన అట్లా రాముకు సోమవారం ఆర్థిక పునరావాసం కింద రూపాయలు 50,000 వేల చెక్కును స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు .ఈ సందర్భంగా మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి -శ్రీనివాస్ గౌడ్, జిల్లా వెల్ఫేర్ అధికారి డాక్టర్ నరేష్, సూపర్వైజర్ పవిత్ర, దొంగ ఆనందరెడ్డి ,మ్యాక లక్ష్మణ్, బండి రవి, మర్రి రాజేష్ ,తదితరులు ఉన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**కరీంనగర్, జులై 14 (నినాదం):** బొమ్మకల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోల అన్నా రెడ్డి లావణ్య కుమారుడు కోల ఆదిత్య సివిల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించగా 3వ వర్ధంతి సందర్భంగా సోమవారం రోజున బొమ్మకల్ సెంటర్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద, వలస కూలీలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కొల అన్నారెడ్డి, చింతల కిషన్ పటేల్, బట్టు రాజేందర్, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**లైన్స్ జిల్లా 320 జి ఆధ్వర్యంలో అన్నదానం**

ఇంజనీర్ కోల అన్నారెడ్డి లావణ్య కుమారుడు కి.శే. కోల ఆదిత్య 3వ వర్ధంతి సందర్భంగా మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్న దానం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కొల అన్నా రెడ్డి. చింతల కిషన్ పటేల్. బట్టు రాజేందర్, రవి కంటి కృష్ణ కిషోర్, రవి కంటి భాగ్యలక్ష్మి, బద్దం మల్లారెడ్డి, లంబు రాజిరెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# మా నాన్నను.. బతికించండి

**తండ్రి కోసం పిల్లల ఆరాటం**
**ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు**



**జమ్మికుంట, జులై 13 (నినాదం):** జన్మనిచ్చిన తండ్రి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ నరకయాతన అనుభవిస్తున్న తన తండ్రి బాధ చూడలేక ఆ చిన్నారులు మా నాన్నను బతికించండి అంటూ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీనివాస్ తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి కాయ కష్టం చేసుకుంటూ పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నాడు. శ్రీనివాస్ తల్లిదండ్రులకు కూడా ఆయనే పెద్ద దిక్కు. విధి ఆడిన వింత నాటకంలో 2021 వ సంవత్సరంలో శ్రీనివాస్ కు మెదడుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధి సోకగానే ఇక్కడితే కానీ దొక్కాడని ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. ఆసుపత్రిలో చూపిస్తే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలుపగా కుటుంబ సభ్యుల సహకారంతో అప్పులు చేసి ఆపరేషన్ చేయించిన తర్వాత శ్రీనివాస్ కోలుకుంటాడని ఆశపడ్డారు. మనం ఒకటి తెలిస్తే వీధి మరొక రాత రాసిందన్నట్టుగా ఆపరేషన్ తర్వాత శ్రీనివాస్ ఆరోగ్యం మెరుగుపడడానికి బదులు క్రమక్రమంగా క్షీణిస్తూ శరీరంపై నియంత్రణ కోల్పోయి కళదళలేని స్థితిలో ఉన్నాడు. గత రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై లేవలేని పరిస్థితి లో ఉండడంతో కుటుంబ సభ్యులే అన్ని సపర్యా లు చేస్తున్నారు. శ్రీనివాస్ ఆరోగ్యం కోసం లక్షలు ఖర్చుపెట్టి ఆస్తుపాస్తులన్నీ అమ్ముకున్నప్పటికీ వైద్యానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన కొడుకు మంచానికి పరిమితం కావడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారులు సైతం తన నాన్నను బతికించుకోవాలని ఆశగా ఎదురు చూస్తూ మానవత్వం ఉన్న దాతల కోసం ఎదురుచూ స్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీని వాస్కు దాతలు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. సహాయం చేయాలనుకునేవారు 9652536615 కానీ, అకౌంట్ నెంబర్ 79046250 360 ఐఎఫ్సి కోడ్ ఎస్ బి ఐ ఎన్ ఓ ఆర్ ఆర్ డి సి జి బి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని వేడుకుంటున్నారు.


## ఇల్లందకుంట ఆలయంలో హనుమాన్ చాలీసా



**జమ్మికుంట, జూలై 14 ( నినాదం ):** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంచిర్యాల్ జిల్లా లక్షెట్టిపేట్ హనుమాన్ చాలీసా భక్త బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటింటా హనుమాన్ చాలీసా నిత్య పారాయణం 12 సంవత్సరాల నుండి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ సుమారుగా 130 కిలోమీటర్లు దూరం నుండి వచ్చిన హనుమాన్ భక్త బృందానికి దేవుని కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలుతో ఉండాలని అభినందిస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శించుకున్న వారికి దేశంలో ఎక్కడి నుండి వచ్చిన భక్తులకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం అలయకమిటి ఛైర్మన్ ఇంగిలే రామారావు సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు.కమిటీ సభ్యులు కాసం నాగేష్ రాంరెడ్డి,పరమేశ్వర్ ఆలయ సిబ్బంది మోహన్, ప్రవీణ్ ఆలయ అర్చకులు వంశీధరచార్యులు, నవీన్ శర్మ పాల్గొన్నారు.

# నిరంతరంగా ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



కరీంనగర్, జులై 14 నినాదం రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు పై నగరపాలక సంస్థ స్పెషల్ డ్రైవ్ చేపట్టిందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధి లో సోమవారం రోజు టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసు అధికారులు, డిఆర్ఎఫ్, పారిశుధ్య అధికారులు సిబ్బంది తో కలిసి కమీషనర్ ఎంక్రోజ్ మెంట్స్ పై డ్రైవ్ ను ప్రారంభించారు. నగరంలోని తెలంగాణ చౌక్ గీతాభవన్ చౌరస్తా నుండి పద్మానగర్ వరకు రోడ్లు, ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న ఆక్రమణలను తొలగించి వేశారు. ఫుట్ పాత్ లు, రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేయరాదని దుకాణదారులను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ హెచ్చరించారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ,నగర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో రోడ్లు, ఫుట్ పాత్ ఎంక్రోమెంట్ల తొలగింపును నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు. పాదచారులకు, వాహానదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆక్రమణలను తొలగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఒక రహదారిలో డ్రైవ్ చేపట్టి ఎలాంటి ఆక్రమణలు లేకుండా తొలగించేలా టౌన్ ప్లానింగ్, డిఆర్ఎఫ్ పారిశుధ్య అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. వాహానదారులకు, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దుకాణాదారులు తమ షాపుల పరిదిలోనే వ్యాపార కార్యకలాపాలు చేస్కోవాలని సూచించారు. రోడ్లు, ఫుట్ పాత్ లు ఆక్రమించి వ్యాపారం చేసే షాపులకు నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. డీసీపి బషిరోద్దిన్, ఏసిపిలు, శ్రీధర్, వేణు, టీపిఎస్ రాజ్ కుమార్, సంధ్య, తేజస్విని, టీపిబివో లు సాయి చరణ్, నవీన్, నధియా, సాయి కిరణ్, ఖాధర్, ట్రాఫిక్ సిఐలు, డిఆర్ఎఫ్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

**విద్యాశాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం**

**మారుమూల ప్రాంతాల విద్యార్థులకు విద్యను అందించడం తన తండ్రి ఆశయం**

**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**






**మహాదేవపూర్, జులై 14 (నినాదం):** విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల షూస్, స్పోర్ట్స్ షూస్ ఖేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ప్రాతినిధ్యం వాహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని, మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని, టీచర్ల కొరత లేకుండా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేశారని ఆయన తెలిపారు. తాను ప్రైవేట్ స్కూల్లో చదువుకున్నానని మాలాగే ఈ మారుమూల ప్రాంత ప్రజల విద్యార్థులు మంచి విద్యను అందుకోవాలని తన తండ్రి దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశయమని మంథని సరస్వతి నిలయంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష తన తండ్రి ఆశయమని తండ్రి ఆశయాలను గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయని, మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఒక పల్లె ప్రాజెక్టుగా తీసుకొని సి ఎస్ ఆర్ నిధులు 15 కోట్లతో అభివృద్ధి ప్రాణాలికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే శంకుస్థాపన చేస్తానని ఆయన వివరించారు. మహాదేవపూర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందిస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మడక మధు, ప్రభాకర్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, సరిత, పిడి గురుసింగ పూర్ణిమ, తహసిల్దార్ రామారావు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ఖాన్, కోట రాజబాబు, కటకం అశోక్, వామన్ రావు, చిటికేసి చక్రధర్, సంతోష్, అస్రార్, కడార్ల నాగరాజు, తోపాటు మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బహుజనగణమన పుస్తకావిష్కరణ

**మహాదేవపూర్, జులై 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే విగ్రహం వద్ద జూలూరి గౌరీ శంకర్ రచించిన బహుజనగణ మన పుస్తకాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించామని ఈ పుస్తకంలో బహుజనుల యొక్క సాధకబాదకాల పైన అనాదిగా బహుజనులు పడుతున్న ఇబ్బందుల పైన సుదీర్ఘమైనటువంటి కవితా సంపుటిని రచించి, బహుజనుల యొక్క బాధలను తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మంథని మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలుకేదారి గీత, మండల యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్,మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, సీనియర్ నాయకులు ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, తుంగల సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, వెన్నంపల్లి మహేష్ తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరంగల్ ప్రాధాన్యతను తగ్గించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, జులై 14(నినాదం):** రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న వరంగల్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించ్చిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు.రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన జిల్లా వరంగల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రాముఖ్యతను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తగ్గించారాన్నారు.ఇందిరమ్మ ఇల్లు పేరిట కాంగ్రెస్ పార్టీ వసూలు తో దోపిడీ చేస్తున్నారన్నారు.వడ్లబస్తాకి 5 కిలోలతో రైతుల దగ్గర దోపిడీ కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను దోపిడీ చేశారన్నారు.గత ప్రభుత్వంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్పు పేరుతో రద్దు చేస్తున్నారన్నారు. గ్రామంలో మధ్యలో కనెక్టివిట్ కోసం మంజూరు చేసిన రోడ్లను మార్పు పేరుతో అడ్డుకుంటున్నారన్నారు.

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల మధ్య కుక్కల కొట్లాట గా మారిందన్నారు. సొంత కాంట్రాక్ట్ పనుల కోసం పాత పనులను రద్దు చేసి వాటినే కొత్తగా మంజూరు అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. లీగల్గా అగ్రిమెంట్ చేసుకున్న పనులను ఎందుకు రద్దు చేస్తున్నారన్నారు. మార్పు అంటే పాత పనులు రద్దు లేదంటే మీ సొంత కాంట్రాక్ట్ కంపెనీకి అగ్రిమెంట్ అదేనా మార్పు అని అన్నారు. గతంలో రెండో విడత నష్టపరిహారం కోసం మంజూరు చేసిన నిధులను విడుదల కోసం ప్రయత్నం చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రజల తీర్పుతో అధికారపార్టీ నాయకులు ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన



**నూతనకల్ జూలై 14 (నినాదం):** బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే సీఎం రేవంత్ రెడ్డికి భయం అవుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నమల్ల యాదవ్ అన్నారు. నాయకులను అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అరెస్టుతో ప్రశ్నించే గొంతులను ఆపలేరని ప్రశ్నిస్తే కేసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని.. ప్రజాపాలనంటే ఇదేనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని ప్రజా పీడన పాలనంటూ అగ్ర వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య, సీపీఎం మండల కార్యదర్శి శంకర్ రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు విజయ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు సరిపడా అందించాలి



**మిర్యాలగూడ, జులై 14 (నినాదం):** రైతులకు విత్తనాలు ఎరువులు సరిపడా అందించాలని ఏఐకేఎఫ్ పసుపుల మట్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం AIKF రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ఎరువులు పురుగుమందులు పరికరాలు రుణాలు సరైన రీతిలో అందుబాటులో లేవన్నారు కేంద్ర ప్రభుత్వం కిరికిరి పెడుతూ కొత్త కొత్త నిబంధనలు తీసుకొస్తూ రైతులపై భారం మోపుతుందన్నారు ప్రైవేటు డీలర్లపై రుణ ఛార్జీలు పడుతుండడంతో ఈ భారాన్ని డీలర్లు రైతులపై వేస్తున్నారని లింక్ ఎరువుల పరిణామం పెంపుతోను డీలర్లు సతమతమవుతూ సబ్సిడీ భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు పంటలు మొక్క దశలో ఉన్నప్పుడు నానో యూరియా డిఏపి వినియోగించాలి దీనికి ముందు ఘన రూపంలో ఉన్న యూరియాను ఉపయోగించాలని సూచిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో AIKF నాయకులు వస్కుల సైదమ్మ పోతుగంటి కాశి ధరావత్ మోహన్ నాయక్ గడ్డి వీరయ్య గురవయ్య లాలు నాయక్ మౌనిక జ్యోతి సందీప్ శారద ముత్తయ్య ఇమ్మానియేల్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య మృతి



**నర్సంపేట, జులై 14 (నినాదం):** ఖానాపురం మండలం దబ్బీర్ పేట గ్రామానికి చెందిన ఎంసిపిఐ (యు) సీనియర్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే ఓంకార్ సహచరుడు మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ సోమవారం మరణించడం జరిగింది .ఈ వార్త తెలిసిన వెంటనే ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి,జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న , ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి ,ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ దబ్బీర్ పేట గ్రామానికి చేరుకొని మల్లయ్య గారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ ఆకారపు మల్లయ్య నీతి నిజాయితీగా విలువల కోసం పనిచేశారన్నారు. దబ్బీర్పేట గ్రామ సర్పంచ్ గా ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించారన్నారు.ఏనాడు అవినీతి , లంచగొండితనం వైపు చూడలేదని నిస్వార్ధంగా బ్రతికిన కమ్యూనిస్టు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు

**ఎస్పీ కిరణ్ ఖరే**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన 24 మంది బాధితులు ఎస్పీని కలిసి తమ సమస్యలు తెలిపారు. పలువురు బాధితులు అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ ఆగడాలపై ఎస్పీకి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అనుమతుల్లేని, అనధికార చిట్ ఫండ్ ఫైనాన్స్, దందాలు చేసే వారిపై కేసుల నమోదుతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే జిల్లా ప్రజలు, తమ సమస్యలను సిసిఎస్/ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కు 87126 58108 కు ఫోన్ ద్వారా తెలుపవచ్చుని, ఎస్పీ పేర్కొన్నారు. పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనేది పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ స్పష్టం చేశారు.

## అధికారుల సహకారంతోనే అక్రమ మొరం తవ్వకాలు

**తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** అధికారుల సహకారంతోనే అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోనీ పంగిడిపల్లి, సోమన్ పల్లి గ్రామాల చెరువుల్లో అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అధికారులు ముడుపులు తీసుకుంటూ అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. మొరం తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. గత కొన్ని రోజులుగా అక్రమంగా జేసీబీ ల ద్వారా మొరం తవ్వకాలు చేస్తూ కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఇంత తతంగం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమార్కులకు సహకారం అందిస్తున్నారని అన్నారు. యాధేచ్చగా నిత్యం వందలాది ట్రిప్పుల మొరాన్ని తరలిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా మొరం తవ్వకాలకు సహకారం అందిస్తున్న అధికారులపై చెరువుల్లో మొరం తవ్వకాలు చేస్తున్న వ్యక్తుల పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ, ఆకినపెల్లి మహేందర్ తదితరులు ఉన్నారు.



## పెండింగ్ బిల్లులు మంజూరు..

**కోదాడ/అనంతగిరి,( నినాదం):** అనంతగిరి మండలం గొంద్రియల గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆలయానికి సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల మంజూరైనట్టు ఈవో చలపతి సోమవారం తెలిపారు. 2015,2016 వ సంవత్సరంలో దేవస్థానం అభివృద్ధిలో భాగంగా అప్పటి చైర్మన్ నెల్లూరు కాంతారావు కొంత ఖర్చు చేశారు.కొన్ని అనివార్య కారణాలవల్ల పెట్టిన నగదుకు సంబంధించి బిల్లులు మంజూరు కాలేదు.ప్రస్తుతం వాటికి సంబంధించిన బిల్లులు రూ. 1,20,000 మంజూరు కావడంతో ప్రస్తుత చైర్మన్ ఏటుకూరి రమేష్,దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల సమక్షంలో మాజీ చైర్మన్ నెల్లూరు కాంతారావుకు అట్టి చెక్కును అందజేశారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా ముందుంటున్న గ్రామ పెద్దలను చైర్మన్ రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ



**కమలాపూర్, జులై 14 (నినాదం) :** మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల లో సోమవారం ప్రధానోపాధ్యాయులు మల్లిక్ ఆధ్వర్యంలో ఫ్యూజన్ ఫైనాన్స్ లిమిటెడ్ పరకాల బ్రాంచ్ సౌజన్యంతో వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు,కంపాక్స్ బాక్సులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్,స్థానిక సి ఐ హరికృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఫ్యూజన్ ఫైనాన్స్ వారు వ్యాపార ధోరణి కాకుండా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ప్రభుత్వ పాఠశాలల లోని పేద పిల్లలకు కావలసిన మెటీరియల్ పంపిణీ చేయడం వారి సేవ దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫ్యూజన్ ఫైనాన్స్ డివిజనల్ మేనేజర్ వినయ్ కుమార్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, ఎస్సై పర్వతగిరి మధు,గూడెపు మొగిలయ్య ,ప్రదానోపాధ్యాయులు శివకుమార్, ఫ్యూజన్ ఫైనాన్స్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్పిఎస్ మండల కమిటీ ఎన్నిక



**మహాదేవపూర్ జూలై 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి బాడీని సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ సమావేశం నిర్వహించగా వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులుగా వీరగంటి సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా చిటికేసి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొమరమ్మ, కార్యదర్శిగా చేకూర్తి రాజబాబు, కోశాధికారిగా చింతకుంట నాగమణి, ప్రచార కార్యదర్శిగా చిటికె చంద్రమోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుజిల్లా అధ్యక్షుడు తెలిపారు.

## స్కాములు, మాయ మాటలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం


**బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ నాయక్**



**నల్లగొండ ప్రతినిధి జులై 14 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం స్కాములు మాయమాటలతో కాలం గడుపుతుందని ప్రజలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు సోమవారం మిర్యాలగూడ పట్టణ రెడ్డి కాలనీలో ని పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటిరెడ్డి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కలిసి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు పరిపాలన ఎంత మంచిగా ఉందో మీ అందరికీ తెలిసిన విషయమే, కేంద్ర ప్రభుత్వ నిధులు ఆ గ్రామాలకు ఎంత వస్తే దానికి సరి సమానంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ప్రతి నెల వారికి అందజేసి గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత అదే విధంగా ఆ కార్మికుల యొక్క జీతభత్యాలు వాటన్నిటిని కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పరిశుభ్రమైన వాతావరణంలో గ్రామ పరిపాలన కొనసాగింది.. ఈనాడు ఆ పరిస్థితి ఎక్కడ కూడా కనబడటం లేదు.. హరితహారం లో ఏవెన్యూ ప్లాంటేషన్ ఎక్కడా లేదు అదే విధముగా పరిశుభ్రత అనేది ఏ గ్రామ పంచాయతీలో కూడా కనబడటం లేదు.. మోరులు తీసే వాళ్ళు లేరు బల్బులు పోతేబల్బులు వేసేవారు లేరు.. ప్రస్తుత ముఖ్యమంత్రి కి ఏ సబ్జెక్టు మీద అవగాహన లేదు, ప్రాజెక్టుల మీద లేదు, గ్రామ పరిపాలన మీద లేదు స్థానిక సంస్థలు వాటి మీద కూడా లేదనీ వాపోయారు.. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని మొత్తం కూడా ఖమ్మంబి పాలేరుకు తరలిస్తా ఉంటే మన జిల్లాకు భారీ నీటిపారుదుల శాఖ మంత్రి ఉన్నా కూడా మన ప్రాంత ఆయకట్టు రైతులకు నీరును అందించడం లేదు..త్వరితగతిన మన ప్రాంత ప్రజలకు నీళ్ళని విడుదల చేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అదేవిధంగా స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న ఈ ప్రభుత్వం ఆ మాటను నిలబెట్టుకోవాలని బీసీల పక్షాన మాట్లాడారు.. అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలన అంతా కూడా అస్తవ్యస్తంగా మారిందని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని కేసీఆర్ గారి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వీరి ప్రభుత్వం ఎన్నిక అయి రెండు సంవత్సరాలు కావస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని ఘాటుగా విమర్శించారు..కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి దుర్గంపూడి నారాయణరెడ్డి జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ధనావత్ బాలాజీ నాయక్ ,ఎండి. మోషిన్ అలీ,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, ఎండి యూసుఫ్, చౌగాని బిక్షం గౌడ్, మట్టపల్లి సైదయ్య యాదవ్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, పేరాల కృపాకర్ రావు, నినావత్ కోటి నాయక్ ,పూనాటి లక్ష్మీనారాయణ, చిర్రా మల్లయ్య యాదవ్ ,గోపాల్ రావు, పెండ్యాల పద్మ, కోదాటి రమ, బచ్చు సాయన్న, రామకోటి, నాగరాజు, తిరందాసు విష్ణు, మాలోతి కిషన్ నాయక్ ,దసురు నాయక్, జాన్సన్, శ్రీనివాస్, ధీరావత్ రవి నాయక్, మాలోతు రవీందర్ నాయక్, షేక్ ఫయాజ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



**కమలాపూర్, జులై 14 (నినాదం):** ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ఉన్న సమస్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెల్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కృష్ణారెడ్డి ఉప్పల్ రైల్వే స్టేషన్ ను పరిశీలించి, ప్రయాణికులను, అధికారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ వారు చెప్పిన సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెల్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ఉన్న సమస్యలు , ఇబ్బందులను పరిష్కరించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని తెలిపారు . ప్రధానంగా ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేయించాలనే లక్ష్యంతో ఉన్నారని, ఆ దిశగా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ కు గడువు ఉందని , అయినా వారం లోపు పనులు పూర్తిచేసే బాధ్యత తో రైల్వే అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కానీ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్ఓబి నిర్మాణ పనులపై ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడడం , కేంద్ర మంత్రిపై అనవసర విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం రైల్వే ల అభివృద్ధి , ఆధునికరణ కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే ప్రయాణికుల కష్టాలను తీర్చడానికి ఆర్ఓబిల నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఉప్పల్ ప్రాంతం మీదుగా ప్రయాణించే వారి కష్టాలను , ప్రజల బాధలను తొలగించాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించారని అన్నారు. పనులు మందకొడిగా కొనసాగడం పట్ల ఇటీవల బండి సంజయ్ కుమార్ రైల్వే అధికారులపై తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేశారనితెలిపారు.గడువులోపు ఆర్ఓబి నిర్మాణ పనులను పూర్తి చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్ అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం పనులు జరుగుతున్న కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టడం , కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేయడం తగదన్నారు. ప్రస్తుతం ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్ కు ఉన్న గడువు లోపు ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారి సుధాకర్, తుమ్మ శోభన్ బాబు భూపతి ప్రవీణ్, జెట్టి సారంగపాణి, మోకెడె ప్రసాద్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

**-తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు**



**సుల్తానాబాద్, జూలై 14(నినాదం):** సిపివేస్ ను రద్దు చేయాలి అని తపస్ పెద్దపల్లి జి ల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస రావు ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. పేడ్డింగ్ లో ఉన్న డి ఏ ను చెల్లించాలని అన్నారు. తెలంగాణ ప్రాంత ఉ పాధ్యాయ సంఘం మండల శాఖఆధ్వర్యంలో సు ల్తానాబాద్ మండలంలోని బాలుర,బాలికల ఉన్న త పాఠశాలలతో పాటు మిగతా ప్రాథమిక, ప్రాథ మికోన్నత ,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల తో తపస్ సభ్యత్వాన్నిచేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మేనిఫెస్టో ర్లో పెట్టిన విధంగా సిపిఎస్ను వెంటనేరద్దు చేయా లని కోరారు. పెండింగ్లో ఉన్న డీఎలను ప్రకటిస్తూ నూతన పిఆర్సిని అమలు చేయాలని ఎస్ జి టి లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాల ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్నమనేని ది లీప్ రావు,మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు,ఉమాశంకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు, తదితరులు పాల్గొన్నారు.

# 16న గంగమ్మ తల్లి బోనాల జాతర

**మంథని జూలై 14 (నినాదం):** ఈనెల 16న మంథని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి బోనాల జాతరను విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ చైర్మన్ గంధం వెంకటస్వామి కోరారు. సోమవారం మంథని పట్టణంలోని బోయినిపేటలో గంగమ్మ తల్లి బోనాల జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్రుల కుల దైవం గంగమ్మ తల్లి బోనాల జాతర ఈనెల 16న బుధవారం ఉదయం 8 గంటల నుండి బోయినిపేటలో ప్రారంభమవుతుందని మంథని పురవీధుల గుండా గోదావరినది తీరం వరకు బోనాల జాతర నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజక వర్గంలోని గంగపుత్రులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి బోనాల నిర్వహణ కమిటీ నాయకులు అంబటి సతీష్, అంకరి ప్రకాష్, అటికేటి కోటేష్, అంకరి శివ, అంబటి సురేష్, మర్రి రఘు, జిదుల రాజేందర్, అంబటి గట్టయ్య, మోసం శంకర్, అంకరి లింగయ్య, మోసం నరసయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 49 రద్దు చేయాలి

**-ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 14(నినాదం న్యూస్):** తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 49 ఆదివాసి ఆస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 49 నీ రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. జీవో నెంబర్ 49 వల్ల ఆదివాసీలు చేసుకుంటున్న పోడు భూములపై హక్కులు కోల్పోతారన్నారు. దాదాపు 333 గ్రామాలు అక్కడ నుంచి తరలించే కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఆదివాసీల పక్షాన అంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే జీవో నెంబర్ 49 ని రద్దు చేసి ఆదివాసీల పక్షాన నిలబడాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు విజ్ఞప్తి చేసారు. ఏదైతే జీవో నెంబర్ 49 తీసుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్కడి స్థానికంగా ఉన్నటువంటి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, గ్రామ సభల తీర్మానం లేకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఆదివాసులు వాళ్లను వాళ్ళు ఎలా రక్షించుకోవాలో ఆదివాసులకు బాగా తెలుసన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు ఆదివాసుల పోడు భూములు చేసుకుంటున్న వ్యవసాయం అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. ఒకవేళ మీరు ఇలాంటి చర్యలకు పాల్పడితే దానికి భారీ మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 49 ని రద్దు చేస్తూ ఆదివాసులు భయభ్రాంతులకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి సుగుణాకర్, కొమురం భీంతుడుందెబ్బ జిల్లా సంయుక్త కార్యదర్శిబండి బాపురావ్,ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు పొరెత్ భరత్,పెసా గ్రామ అధ్యక్షులు తుమ్మిడిహెట్టి పొరెత్ విఘ్నేష్ -పెసా గ్రామ ప్రధాన కార్యదర్శిపొరెత్ ప్రవీణ్ -పెసా గ్రామ ఉపా అధ్యక్షులు గ్రామ పెద్దలు- తొర్రెం వాగు, పొరెత్ పత్రు, పొరెత్ చరణ్ దాస్, కుద్మెత బావుజీ, కోవ చరణ్, విర్దండి గ్రామ పెసా అధ్యక్షుడు,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసి రిజర్వేషన్

# అమలు చారిత్రాత్మక నిర్ణయం

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**
**తీన్మార్ మల్లన్న కార్యాలయం పై దాడి హేయమైన చర్య**
**బీసీ రిజర్వేషన్ తో కవితకు సంబంధం లేదు**
**బిసి రిజర్వేషన్ను అడ్డుకున్న ది అగ్రవర్ణాలే**
**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్**



**సుల్తానాబాద్, జూలై14 (నినాదం):** 42 శాతం బీ సి రిజర్వేషన్ అమలు చారిత్రాత్మక నిర్ణయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలుపుతున్నానని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ అన్నారు. సోమ వారం విలేకరులతో మాట్లాడుతూ,బీసీలకు రాజ కీయ రంగంలో రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని పె ద్ద ఎత్తున ఉద్యమాలు జరిగిన బీఆర్ఎస్ ప్రభు త్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. 10 సం వత్సరాల కాలంలో గుర్తుకురాని బిసి రిజర్వేషన్ల పెంపుపై ఎమ్మెల్సీ కవిత సంబరాలు నిర్వహించ డం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తన తం డ్రి కెసిఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉ న్నా, బీసీలను ఏనాడు పట్టించుకున్న పాపాన పో లేదని అన్నారు. బి ఆర్ఎస్ పాలనలో దళితులకు, బీసీలకు ఎలాంటి ప్రాధాన్యత లేదని, కేవలం అగ్ర వర్ణాలను అందలం ఎక్కించి మంత్రివర్గంలో రెడ్డి, రావులకే ప్రాధాన్యతనిచ్చారని అన్నారు. క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న కవిత నిర్దేశించి మాట్లాడిన మాటల్లో ఎలాంటి వేరే ఉద్దేశం లేదని, తన యొక్క పత్రిక భాషలో మాట్లాడితే తీన్మార్ మల్లన్న కార్యాలయం పై కవిత దాడి చేయించడం సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకునే విధంగా ఉందని, అంత అహంకారం పనికి రాదని, కవిత ఆస్తుల కోసం తన కుటుంబ పార్టీని కాదని జాగృ తి పేరుతో వేరే దుకాణం పెట్టిందని న్యాతరి శ్యాం సుందర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత తీన్మార్ మల్లన్నకు క్షమాపణలు చెప్పాలని శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి సంవత్సరం న్నర కాలంలోనే ప్రజా ప్ర భుత్వంగా,అట్టడుగు వర్గాల పార్టీగా గుర్తింపు తీ సుకువచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందన్నా రు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో అట్టడుగువర్గాలై న ఎస్సీ ఎస్టీ బీసీలకు పెద్దపీట వేసి తన యొక్క ఉదార స్వభావాన్నిచాటుకున్నారని కొనియాడా రు. 42 శాతం బిసి రిజర్వేషన్ల పెంపుతో బీసీలలో రాజకీయ చైతన్యం పెరిగిందని,తద్వారా రాజకీ య రంగంలో బీసి కోట ఎంపీ ఎమ్మెల్యే జిల్లా పరి షత్ మండల పరిషత్ఎంపిటిసిమున్సిపల్ సర్పం చ్ ఎన్నికల్లో బీసీలకు గణనీయమైన సీట్లు పెరు గుతాయనిన్యాతరి శ్యాంసుందర్ తన ఆశాభా వాన్ని వ్యక్తం చేశారు.

# అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి



**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, జూలై 14(నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన జి.నాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమి వివరాలు రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం జంగాల్పేట్ గ్రామానికి చెందిన మరుశెట్టి లక్ష్మయ్య తమకు చెందిన పట్టా భూమిని ఎలాంటి సమాచారం లేకుండా ఇతరులు పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మత్స్యకారులు తమ దరఖాస్తులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం పొంది చెరువులలో చేపలు పట్టే వారు లైసెన్స్ పొంది గోదావరి నదిలో చేపలు పట్టడం వలన తాము నష్టపోతున్నామని, అట్టి లైసెన్సును రద్దు పరిచి తమను ఆదుకోవాలని కోరారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన దుర్గం ప్రమీల నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి గ్రామంలోని 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్ తమ వార్డులో గతంలో అంగన్వాడీ కేంద్రం ఉండేదని, గ్రామాల విభజన సమయంలో తీసివేశారని, తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

# అధికార బలంతో డ్రైనేజీ స్థలం కబ్జా

**అక్రమాలకు పాల్పడుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్**




**మంథని జూలై 14 (నినాదం):** అధికార పార్టీ బలంతో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య డ్రైనేజీని మూసేసి స్థలాన్ని కబ్జా చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ మంథని మున్సిపల్ 2వ వార్డు పెద్దలు గంగాధర సమ్మయ్య ఆరోపించారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీపతి బానయ్య 2 వార్డ్ పరిధిలోని ఎరుకల గూడెంలో తన ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకు న్నారన్నారు. డ్రైనేజీని మట్టితో పూడ్చి వేయడంతో పాటు పైపు లైన్ ద్వారా ఏకంగా డ్రైనేజీకి డైవర్షన్ ఇచ్చారన్నారు. డ్రైనేజీ స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్‌ను నిర్మించుకుంటున్నారన్నారు. డ్రైనేజీ స్థలాన్ని కబ్జా చేయడం వల్ల మీద నుంచి వచ్చే డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లకుండా ఉంటుందన్నారు. రహదారి ప్రధాన రహదారిపై వరద నీరు వెళ్తే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదముందన్నారు. ఇంత జరుగుతున్నా మంథని మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. డ్రైనేజీ స్థలాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని ఎన్ని సార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శ్రీపతి బానయ్య అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి ఇలాంటి అక్రమాలకు పాల్పడటం షరమాములుగా మారిందన్నారు. ఎదురు మాట్లాడే వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. అధికార పార్టీ అండదండలతో తనను ఎవరు ఏం చేయలేరని ఆయన ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ డ్రైనేజీ స్థలం కబ్జా విషయంపై జిల్లా కలెక్టర్‌కు సైతం నాలుగుసార్లు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కబ్జా పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు దండె మధూకర్, శంకర్‌లు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికై ప్రజలు సహకరించండి

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్, జూలై 14(నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కోరారు. సోమవారం సుల్తానాబాద్ మున్సి పల్ కేంద్రంలోని 6వ వార్డు లో100 రోజుల ప్రణా ళికలో భాగంగా వర్షపునీరు ఇళ్లలోకి, మెయిన్ రో డ్డుకు పైకి రాకుండా జెసిబితో పిచ్చిమొక్కలను, తుమ్మ లను, డ్రైనేజీ సిల్టుతొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కాలనీలను పరిశుభ్రంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ప్రజలు ఆరో గ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, నిత్యం కా లనీ లకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనా లకు విధిగా తడి, పొడి చెత్తను అందిం చాలని రో డ్లపై మురుగు కాలువలలో చెత్తను ,ప్లాస్టిక్ వ్యర్థా లను వేయవద్దని వార్డు ప్రజలకు తెలియజేశారు . అనంతరం మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్ శ్రీరాంపూర్ రోడ్లని పరిశీలించి చెత్తని ఎప్పటికప్పు డు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇ న్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ నారాయణ, ఆర్ పి అంజలి,శానిటేషన్ సిబ్బందిశ్రవణ్ కుమా ర్ రాజ్ కుమార్ తో పాటు వార్డు ప్రజలు పలువు రు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి



**ధర్మారం జూలై 14 (నినాదం):** మంచిర్యాల, ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన పస్తం చంద్రయ్య ధర్మారం లోని తన చెల్లెలు పర్వతం మమతా ఇంటి కి, వచ్చి ఆదివారం రోజున రాత్రి చంద్రయ్య ఇంటి ముందు గల మర్రి చెట్టు దగ్గర కరెంటు పోల్ కి గల వైర్ ఒకటి చెట్టు కు తాకి ఉండగా దాన్ని పక్కకు జరుపుదామని పట్టుకోగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడని అతని కొడుకు పస్తం నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపాడు.

# బీసీలను చైతన్య పరిచేల బహుజనగణమన

**హైకోర్టు చివాట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, జూలై 14( నినాదం ):** జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన పుస్తకం బీసీలను చైతన్య పరిచేల ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన అనే పుస్తకాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం యువకులు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నారని భారత దేశం మౌలిక సిద్ధాంతాలు కూడ తెలియకుండా కేవలం చదువు, ఉద్యోగం కోసం మాత్రమే తాపత్రేయ పడుతున్నారన్నారు. దీన్ని వల్ల దేశంలో కులాలు, మతాలు ఏ విధంగా నడుస్తున్నాయో తెలియకుండా పోతున్నదని దీనిని అసరా చేసుకునే కొంత మంది మోసం చేసిన వాళ్లే మోసం చేయడడానికి సిద్ధంగా ఉంటున్నారన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే మంథని నియోజకవర్గమేనన్నారు. నేటి సమాజంలో బీసీ పరిస్థితులు, దక్కాల్సిన గౌరవం, చట్ట సభలో వారి వాటా వంటి వాటిపై బీసీలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే విధంగా గౌరీ శంకర్ బహుజనగణమన అనే అద్భుతమైన పుస్తకాన్ని రచించారన్నారు. ఈ పుస్తకంలో చట్ట సభలకు పెద్ద కులాలు బహిరంగ సభలకు బీసీ కులాలు ఇంకా ఇది చెల్లదు గాక చెల్లదు అనే గొప్ప విషయాలను పొందుపర్చారన్నారు. బీసీ కమీషన్ మెంబర్‌గా, కవిగా, రచయితగా బహుజనుల కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి జూలూరు గౌరీ శంకర్ అని పుట్ట మధూకర్ కొనియాడారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బీసీలను చైతన్య వంతులను చేసేందుకు పుస్తకాన్ని రచించిన గౌరీ శంకర్ బహుజనగణమన పుస్తకాన్ని ప్రతీ ఒక్కరు చదవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించక పోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హైకోర్టు చివాట్లు పెట్టడం వల్లనే హడావుడిగా ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతుందన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు, ఆర్డినేన్స్?ల పేరుతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో నడుస్తున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మళ్లీ అవలీలగా మోసం చేసేందుకు సిద్ధమవుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎంబీసీ, మున్నూరు కాపు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా వాటి గురించే పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ మెంబర్ ను

# సన్మానించిన భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ

**అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ మెంబర్‌ను సన్మానించిన భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ..**



**సుల్తానాబాద్, జూలై 14(నినాదం):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అ డ్వైజరీ కమిటీ మెంబర్ గా ప్రమాణస్వీకారం చేసి మొదటి సారిగా కరీంనగర్ నకు విచ్చేసిన ఎలిగే డు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికే యులు బుర్ర ఆంజనేయులు గౌడ్ ని ఆయన ని వాసము లో సోమవారం భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షుడు అకినపల్లి నాగరాజు మాట్లాడు తూ వారి నియామకం మన ప్రాంతానికే గర్వ కార ణమని అన్నారు. ఈ కార్యక్రమములో సేవ సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష్ బాబు, కేశెట్టి లక్ష్మణ్ కుమార్,మల్యాల వేణు గోపాల్,సుద్దాల వెంకటేష్ తోర్తి శంకర్ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 49ని రద్దు చేయాలి



**కాగజ్ నగర్ (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలానికి చెందిన ఆదివాసీ నాయకులు ఆధ్వర్యంలో జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని కాగజ్ నగర్ ఎమ్మార్వో మధుకర్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 21న కొమురం భీం జిల్లాలో ఉన్నా అన్ని మండలాలకు బంధు ప్రకటిస్తున్నామని ప్రజలం దరూ సంపూర్ణ మద్దతు తెలుపాలని వారు కోరారు 28 తారీకు రోజున జిల్లా కలెక్టర్ భవనం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించబోతున్నామని తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్ర మంలో సుర్పం రామ్ శావ్ చకటి రవీందర్ సుర్పం మరు ఆత్రం రావ్ శావ్ కాగజ్ నగర్ మండలానికి చెందిన పెద్దమాలిని మాణిక్ పటార్ ఊట్పల్లి చిన్నమాలిని రేగులగూడ ఆలీ కూడా లైన్ కూడా మారేపల్లి సంబంధించిన ఆదివాసి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించాలి

**-దుర్గం దినకర్ కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి**



**ఆసిఫాబాద్, జూలై (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదురుగా నిర్మిస్తున్న బీసీ బాలికల పోస్టుమెట్రిక్ వసతిగృహం కోసం గత ప్రభుత్వం 2.9 కోట్లతో నిర్మాణం చేపట్టగా నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి .కానీ ఇప్పటివరకు ఆ పనులను పూర్తి చేయకపోగా పిచ్చి మొక్కల సైతం పెరిగి ఉంది అపరిశుభ్రంగా ఉంది. ఆ వసతి గృహం కు ఫ్లోరింగ్ ప్లంబింగ్ విద్యుత్ రంగులు వేస్తే వినియోగంకు తీసుకురావచ్చు ఈ వసతి గృహం పూర్తి కాకపోవడం వలన జనకాపూర్ లోని అద్దేభవన్లో బీసీ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతిగృహం కొనసాగుతోంది గృహంలో వందమంది విద్యార్థులు లక్ష్యం నిర్దేశించిన పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేక 42 నుంచి 50 మందిని మించి విద్యార్థులను తీసుకోవడం లేదు పైగా నెలకు 18 వేల రూపాయల ప్రభుత్వం అద్దె చెల్లిస్తుంది. కొత్తగా నిర్మిస్తున్న భవనాన్ని త్వరగా పనులు పూర్తి చేసి సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లోని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి గారిని వెంటనే పిలిపించి నూతనంగా నిర్మించిన పోస్ట్ మెట్రిక్ బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి కావాల్సిన సౌకర్యాలపై నివేదిక తయారు చేయాలని ఆదేశించడం జరిగింది.

## బహుజగణమన పుస్తకాన్ని

# ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మంథని జూలై 14 (నినాదం):** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోనీ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ముత్తారం మండల నాయకులు గౌరీ శంకర్ రచించిన బహుజగణమన పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ పుస్తకం క్రింది కులాల్లో వచ్చిన చైతన్యం ఉద్యమస్ఫూర్తి, వారి నాయకత్వ లక్షణాలను ఈ సంపుటి విశదీకరిస్తుంది. ఈ దేశమంటే మేమే. మా సముచితస్థానం కొరకు ఉద్యమిస్తాం అని ఈ బీసీ కావ్యం తెలియజేస్తున్నది బీసీ లు దుఃఖ సాగరం నుండి బయటపడి, విభజన రేఖలు చెరిపేద్దాం అనే స్ఫూర్తిని గౌరీ శంకర్ తెలియజేశారు. పూలే స్ఫూర్తి తీసుకుని లెక్కల ద్వారా అసమానతలు వివరించారు. అట్టడుగు కులాలకు చెందినవారు ఊరిలో వెలివేతలకు గురైన బీసీలు చట్టసభలైన అసెంబ్లీ పార్లమెంట్లోకు వెళ్లాలి. మేమెంతో మాకంత అన్న స్ఫూర్తితో బహుజన ఉద్యమం పకడ్బందీగా నిర్మించబడాలి. మాది మాకే మీది మీకే అన్నది ఇప్పుడు నినాదం కాదు అది వర్తమాన ఉద్యమంగా మారింది. ఆర్థిక,రాజకీయ ,సామాజిక న్యాయాలు బీసీలకు దక్కకుండా పోయాయి అందుకోసం మరో బీసీ విప్లవం రావాలి అన్న స్ఫూర్తి ఈ బహుజనగణమనలో అడుగడుగునా కన్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోతి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ కలసి సోమవారం రోజున ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పుస్తకంను ఆవిష్కరించారు.

## ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, జూలై ( నినాదం న్యూస్):** తిర్యాణీ మండలంలోని కన్నెపల్లి గ్రామానికి అక్కెపెల్లి మల్లేష్ 45. సోమవారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామ శివారులోని ఓ చెట్టుకు తాడుకట్టి ఉరేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆర్థిక ఇబ్బందులతోనే మల్లేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు

# విద్యార్థులు తమవంతు కృషి చేయాలి








**విద్యార్థుల అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**ఆసిఫాబాద్, జూలై (నినాదం న్యూస్):** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులు తమవంతు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. సోమవారం కెరమెరి మండలంలోని మోడీ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ఆయన పాల్గొని మాట్లాడారు యువత మాదకద్రవ్యాల అలవాటు పడి..ఆ మత్తులో అనేక నేరాలకు పాల్పడుతూ. తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ.. చదువుపై దృష్టి సారించి. ఉన్నతస్థాయిలో రాణించాలని ఆకర్షించారు. యువతులు ర్యాగింగ్. ఈవిటీజింగ్. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వేంటనే 1908 లేదా 8712670551 నెంబర్ కు కాల్ చేసి తెలపాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రకాష్. సీఐ సత్యనారాయణ. ఎస్ఐ మధుకర్ తదితరులు ఉన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన

**35 కోట్లతో సుబ్లైడ్ గ్రామ అభివృద్ధికి చర్యలు**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, జూలై14(నినాదం):** పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అజ్మీర తండా గ్రామంలో 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయల పాడు వరకు 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు.గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు 27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు. పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లైడ్ గ్రామంలో 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లైడ్ గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డు లోనీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డు 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లెడ్ గ్రామంలో దాదాపు 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, నేటి నుంచి 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సిం హారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెన్ట్, తిరుమలాయ పాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కృషి చేస్తా : మంత్రి శ్రీధర్ బాబు



**మహాదేవపూర్ జులై 14,( నినాదం):** రైతు సంక్షేమానికి తాను కృషి చేస్తానని ఐటీ పరిశ్రమలు శాసనసభ వివరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని మిర్చి రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వ హిం చిన సమావే శంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లభించే రైతులు ఆనందంగా ఉండేందుకు మిర్చి రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్చి పౌడర్ మిల్లును ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు తగినంత యూరియా అందేలా చూడాలని మంత్రికి రైతులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మేసినేని కృష్ణారావు,తడకల జగదీష్, ఓలిశెట్టి సంజీవ్, కవ్వాల శేఖర్, తాటికొండ శ్రీనివాస్, ఎర్రవెల్లి లింగారావు,వెంకటేశ్వరరావు, జాడిగడ్డతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం భారీ రాయితీలు

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**పామాయిల్ సాగుతో అధిక లాభాలు**

**ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**పామ్ ఆయిల్ సాగులో అంతర్గత పంటలు**

**శాసనసభ్యులు కాలే యాదయ్య**

**షాబాద్‌లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి**

**చేవెళ్ల జులై 14(నినాదం):** ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని, ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు భారీ రాయితీలను ఇస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం, షాబాద్ మండలం పెద్దవేడు గ్రామంలో సురేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలను పొందవచ్చునని, ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం భారీ రాయితీలను అందిస్తుందని,అన్నారు. రైతులు అధిక లాభాలతో ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అనేక రాయితీలను ఇస్తుందని,తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పంటలలో అంతర్గట పంటలను వేసి వ్యవసాయదారులు అధిక లాభాలను పొందవ చ్చు పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా ప్రభుత్వ లక్ష్యం అని, సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసిరి సురేందర్ రెడ్డి, పిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, రంగారెడ్డి జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, జూలై (నినాదం) :** క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే అన్నారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థినిలు హిమబిందు, బిక్కుబాయి ఇటీవల ఎవరెస్టు శిఖరం బేస్ పాయింట్ చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని చాంబర్లో ఎవరెస్ట్ ఎక్కిన విద్యార్థినిలను అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలసి జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతోపాటు తమకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఎవరెస్ట్ అధిరోహించిన పూర్ణ స్ఫూర్తితో వివరిస్తూ అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యావో ఆడెపు భాస్కర్, డి ఆర్ డి ఓ దత్త రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య తదితరులు ఉన్నారు.



## మండల ప్రత్యేకాధికారులు వారి పరిధిలోని కేజీబీవీలు పాఠశాలలను సందర్శించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి జులై 14 (నినాదం) :** మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని కేజీబీవీ పాఠశాలలను సందర్శించాలని అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు .సోమవారంప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ప్రస్తుతం వాతావరణం వేసవి లాగ ఉన్నందున భవిత సెంటర్లో, కేజీబీవీ స్కూళ్లలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, మండల విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ సిబ్బందిని కోరారు.మండల ప్రత్యేక అధికారులు భవిత సెంటర్లలో వచ్చిన మెటీరియల్ ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లో సంతకం చేయాలని చెప్పారు. అనంతరం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు .కాగా ఈ సోమ వారం మొత్తం (138) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (82),జిల్లా అధికారులకు (56) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డీఓ వై .అశోక్ రెడ్డి , పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

NINADAM CINEMA



## హరిహరవీరమల్లు రన్‌టైమ్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'హరి హర వీరమల్లు'. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిన్నారు. ఇటీవల రిలీజ్ చేసిన హరిహర వీరమల్లు థియేట్రికల్ -ట్రైలర్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. మొత్తం 162 నిముషాల అనగా రెండు గంటల 42నిమిషాల రన్ -టైమ్ తో యూ/ఎ సర్టిఫికెట్ తో ఫైనల్ వర్షన్ ను లాక్ చేసారని సమాచారం. సినిమా వీక్షించిన సెన్సార్ టీమ్ నుండి హరిహర టీమ్ కు ప్రశంసలు లభించాయి. చారిత్రక నేపథ్యాన్ని చక్కగా చుపించారని దర్శకుడిని అభినందించారని తెలుస్తోంది. చాలా కాలంగా పవర్ స్టార్ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఆయన ఫ్యాన్స్ కు హరిహర ఒక ఫీస్ట్ లా ఉండబోతుందని యూనిట్ బలంగా నమ్ముతోంది. నేడు సెన్సార్ టీ-మ్ అభినందించడంతో వారి నమ్మకం రెట్టింపైంది. అందుకోసం వైజాగ్ వేదిక కాబోతుంది. ఈ నెల 20న హరిహర ప్రీ రిలీజ్ వేడుకకు ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రాజామౌళి ముఖ్య అతిథిగా రానున్నారు.

## ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

**కన్నప్ప బ్యూటీ నటి ప్రీతి ముకుందన్**



ఇటీవల వచ్చిన 'కన్నప్ప'తో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు నటి ప్రీతి ముకుందన్. ఆ సినిమాలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ కీలకపాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ప్రీతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్ అని అన్నారు.కన్నప్ప లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అనుకోకుండా అవకాశం వచ్చింది. కొన్నిసార్లు మన ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద సినిమాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. సవాలుగా ఉండే పాత్రలంటే నాకు ఇష్టం. అవి కష్టంగా ఉన్నప్పటికీ గుర్తింపు తెస్తాయి. అలాంటి పాత్రలు ఉంటే ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధమే. కన్నప్పలో ప్రభాస్‌తో (సశశిరశ) కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం.

## కొత్తపల్లిలో ఒకప్పుడు నుంచి సాంగ్ విడుదల




ప్రవీణ పరుచూరి దర్శకురాలిగా పరిచయమవుతున్న చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సినిమా జులై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా -ట్రైలర్ ఆకట్టు-కుంది. తాజాగా ఈ చిత్రంలోని 'రంగనాయకి' సాంగ్ లిరికల్ వీడియో రిలీజైంది. గ్రామీణ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ మెలోడీ సాంగ్ అభిమానులను అలరిస్తోంది. మణిశర్మ ఈ పాటను కంపోజ్ చేశారు. ధనుంజయ్ సీపాన ఆలపించారు. చైతన్య ప్రసాద్ లిరిక్స్ అందించారు.

## అలనాటి నటి బిజ సరోజాదేవి కన్నుమూత

**తెలుగులో అగ్రహీరోలతో నటించిన సరోజ**



మరో తార రాలిపోయింది. ఒక్కరోజు తేడాతో కోట జ్ఞాపకాలను మరువకుండానే నటి బి. సరోజాదేవి కన్నుమూశారు. సీనియర్ నటి, పద్మభూషణ్ గ్రహీత బి.సరోజాదేవి (87) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు. తెలుగు, కన్నడ, తమిళ సినిమాల్లో సరోజాదేవి ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. 1938లో కర్ణాటకలో జన్మించిన సరోజాదేవి 13 ఏళ్ల వయసులోనే చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు. 200కు పైగా సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు. 1955లో 'మహాకవి కాళిదాస' అనే కన్నడ సినిమాతో చిత్రసీమలోకి అడుగుపెట్టారు సరోజాదేవి. 'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో అవకాశం వచ్చింది. దీనికంటే ముందు పాండురంగ మహత్యం, భూకైలాస్ ముందుగా విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991) వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు. 1955 నుంచి 1984 మధ్య 29 ఏళ్ల పాటు- వరుసగా 161 సినిమాల్లో లీడ్‌రోల్‌లో నటించిన ఏకైక నటిగా సరోజాదేవి చరిత్ర సృష్టించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఆమెను 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

## హనీతో మళ్లీ మొదలైన ప్రయాణం : నవీన్ చంద్ర



'అందాల రాక్షసి' తో తెలుగు తెరకు పరిచయం అయిన టాలెంటెడ్ హీరో నవీన్ చంద్ర. తన నటనతో మెప్పించినప్పటికీ, కమర్షియల్ హిట్లు మాత్రం కొంత కాలంగా దక్కడం లేదు. అయినా కూడా, ఆయన వినూత్న కథలను ఎంచుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. వరుస పెట్టి త్రిల్లింగ్ చిత్రాలతో అలరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా, సైకలాజికల్ థ్రిల్లర్ 'హనీ' సినిమా ద్వారా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే నవీన్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అవుతుంది. మా ప్రయాణం త్వరలో ప్రారంభం..' అంటూ ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు. దీంతో కొంతమంది నెటిజన్లు అతను కొత్తగా ప్రేమలో పడ్డ డేమోనని అనుకున్నారు. కానీ తీరా విషయం తెలిసి నవీన్ కొత్త సినిమా ప్రమోషన్ మట్టేనని తెలిసి కొంతమంది నిరాశ కూడా వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 'పలాస 1978' తో విమర్శకుల ప్రశంసలు పొందిన కరుణ కుమార్, ఈసారి భావోద్వేగాలు, మానసిక సంఘర్షణ మధ్య నడిచే గాఢమైన కథతో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, రవి పీతలతో కలిసి శేఖర్ స్టూడియో బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సంగీతం అజయ్ అరసాడ అందించగా, దివ్య పిళ్ళై, దివి వడ్లమణి, రాజా రవీంద్ర, కళ్యాణి మాలిక్, బేబీ జయని తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు నవీన్ అధికారికంగా ప్రకటించారు.

## సినిమా వదిలేస్తానని ఏడ్చేశా : నటి ఇలియానా



**'దేవదాసు' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన ఇలియానా బ్యూటీ తన అందంతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాంతో ఈ మూవీ తర్వాత నుంచి ఈమెకు అదిరిపోయే రేంజ్ క్రేజీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. కానీ ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ గురించి తెలియంది కాదు..**

అవకాశాలు వచ్చినట్లే వచ్చి ఆగిపోతాయి. ఇలియాన విషయంలో కూడా ఇదే జరిగింది. దీంతో ఈ అమ్మడు బాలీవుడ్ లోకి ఎంట్రీ- ఇచ్చి అక్కడ కూడా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రజంట్ ఇండస్ట్రీకి దూరంగా ఉండి.. తల్లి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇలియానా సినీ ప్రయాణంలో ఒక కీలక మలుపు గురించి పంచుకుంది.. సినీ రంగం బాహ్యంగా గ్లామరస్‌గా కనిపించినా, వాస్తవానికి చాలా ఒత్తిడులు, భావోద్వేగాలతో కూడి ఉంటుంది. ముఖ్యంగా 'దేవదాసు' సినిమా -టైమ్‌లో ఎదుర్కొన్న కష్టం ఎప్పటకి మర్చిపోలేను. ఫస్ట్ సినిమా కావడం వల్ల, సెట్స్‌లో కొత్త వాతావరణం, భాష, వర్క్ కల్చర్ వల్ల ఒత్తిడి ఎక్కువయ్యింది. దీంతో మా అమ్మకి ఫోన్ చేసి 'సినిమా వదిలేస్తానని' ఏడ్చిన.. ఆ సమయంలో తల్లి ధైర్యం చెప్పడం వల్లే ఆమె ఆ సినిమాను పూర్తి చేయగలిగాను. ఈ సంఘటన నా జీవితాన్ని మార్చేసింది. అదే సినిమా నన్ను స్టార్ గా నిలిపింది.ఒత్తిడిలోనూ ధైర్యంగా ముందుకెళ్లడం ఎంత అవసరమో,మన కుటు-ంబ సభ్యుల మద్దతు కూడా అంతే ముఖ్యం' అని చెప్పుకొచ్చింది. ఈ అమ్మడు మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741